




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 216 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 12 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :216 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 12 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur




## వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

- మంగళగిరిలో మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమం
- ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారా లోకేశ్
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు కూడా వస్తుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు మధ్యాహ్నం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభలో తాడేపల్లి మహానాడు ప్రాంతానికి చెందిన 430 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. నేడు మొత్తం 1030 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు.

**గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగినా పట్టించుకోలేదు**

దశాబ్దాల కల అయిన శాశ్వత ఇంటి పట్టాలు అందించాలని ఇక్కడి ప్రజలు కోరారు. ఏడాదిలోగా బట్టలు పెట్టి మొదటి దశ ఇంటి పట్టాలు ఇస్తానని చెప్పా. 11 నెలల్లో హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. గతంలో ఇంటి పట్టాల కోసం చెప్పులరిగేలా తిరిగారు. జిరాక్స్ లకు, అర్జీలకే వేలరూపాయలు ఖర్చు చేశారు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన కొలతలు తీశాం. ఆ వివరాలన్నీ వచ్చిన వెంటనే కేబినెట్ లో చర్చించి పాలసీ తీసుకువచ్చాం.

వివరాలు 2లో..





# అంగరంగ వైభవంగా స్వామివారి తెప్పోత్సవం

- గౌతమి గోదావరి నదిపై శ్రీవారు తెప్పోత్సవం
- స్వామివారి నదిపై విహరిస్తుంటే సూచిన కన్నులు చల్లనా చూడని కనులు దండగా

ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 11: కోనసీమ తిరుమల వాడపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుచున్నవి శుక్రవారంస్వామి వారి మేలుకొలుపుసేవ, అలంకరణోత్సవం, సుప్రభాత సేవ ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గౌతమీ నదీ తీరాన నుంచి తీర్థపు బిందె తీసుకొని వచ్చుట, స్వామి వారికి నిత్యార్చన,జరిపించారు. ఆలయ అర్చకులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు బృందం నిత్య హెూమములు, దిగ్ దేవతా బలిహారణ, ద్రవిడ వేదపారాయణ, నీరాజన మంత్రపుష్పములతో స్వామివారి పూజా కార్యక్రమం నిర్వహించారు.

వివరాలు 2లో..

## నితీశ్ మరికొన్ని రోజులు మాత్రమే సీఎంగా ఉంటారు

- సీఎం నితీశ్ కుమార్ భవితవ్యంపై ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు
- నితీశ్ ను బీజేపీ మరోసారి సీఎంగా అంగీకరించబోదని వ్యాఖ్య
- ఇండియా కూటమి తరపున గెలిచినా సీఎం కారన్న పీకే




పెన్ పవర్ డెస్క్:బీహార్ సీఎం నితీశ్ కుమార్ గురించి ప్రముఖ రాజకీయ వ్యూహకర్త, జన్ సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. నితీశ్ కుమార్ చివరి రాజకీయ ఇన్నింగ్స్ లో ఉన్నారని చెప్పారు. ఆయన మరికొన్ని రోజులు

వివరాలు 2లో..

## ముదురుతున్న వాణిజ్య యుద్ధం... అమెరికాపై 125 శాతం సుంకాలు విధించిన చైనా

- చైనాపై 145 శాతం సుంకాలు విధించిన అమెరికా
- యూఎస్ పై సుంకాలను 84 శాతం నుంచి 125 శాతానికి పెంచిన చైనా
- ట్రంప్ సుంకాలు ఏకపక్షంగా ఉన్నాయన్న జిన్ పింగ్



పెన్ పవర్ డెస్క్:అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరమవుతోంది. చైనాపై అమెరికా 145 శాతం సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో చైనా కూడా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తూ అమెరికాపై సుంకాలను పెంచింది. యూఎస్ పై సుంకాలను 84 శాతం నుంచి 125 శాతానికి

వివరాలు 2లో..

## ఈ సైకోగాళ్లను నడిరోడ్డుపై ఉరితీసిన తప్పులేదు

- వదిన భారతి రెడ్డిపై కిరణ్ చేసిన వ్యాఖ్యల పట్ల షర్మిల ఏమన్నారంటే...!
- వైఎస్ భారతిపై ఐ-టీడీపీ కార్యకర్త కిరణ్ అనుచిత వ్యాఖ్యలు
- ఇలాంటి సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరితీయాలన్న షర్మిల
- ఇటువంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం అని ఆగ్రహం

వివరాలు 2లో..



## ఒంటిమిట్ట సీతారామలక్ష్మణులకు బంగారు కిరీటాలు బహూకరించిన పెన్నా సిమెంట్స్ అధినేత

- ఒంటిమిట్ట రామాలయానికి విలువైన కానుకలు
- కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన పెన్నా ప్రతాపరెడ్డి
- స్వర్ణ కిరీటాల విలువరూ.6.60 కోట్లు



## "భారతీయులకు ఇలా జరగాల్సిందే"

### 26/11 దాడుల తర్వాత హెడ్లీతో చెప్పిన రాణా



- తహవ్వుర్ రాణా భారతదేశానికి అప్పగింత
- 2008 ముంబై దాడుల్లో రాణా పాత్రపై విచారణ
- డేవిడ్ హెడ్లీతో కలిసి కుట్ర పన్నినట్లు ఆరోపణలు
- ఎన్ఐఏ కస్టడీకి రాణా, కొనసాగనున్న విచారణ

పెన్ పవర్ డెస్క్:2008 ముంబై దాడుల సూత్రధారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణా (64)ను అమెరికా నుంచి భారత్ కు అప్పగించారు. పాకిస్థాన్ మూలాలున్న కెనడా దేశస్థుడైన రాణా, ముంబై దాడుల్లో 166 మంది మృతికి కారణమైన కుట్రలో పాలుపంచుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. దాదాపు రెండు దశాబ్దాలపాటు

వివరాలు 2లో..

## ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారు?

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ విచారణకు హాజరయ్యానన్న జోగి రమేశ్
- చంద్రబాబు సీటు కోసం సొంత పుత్రుడు, దత్త పుత్రుడు పోటీ పడుతున్నారని ఎద్దేవా
- అక్రమ కేసులతో తనను భయపెట్టలేరని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:తనపై అక్రమ కేసులు పెట్టి ఏదో సాధించాలనుకుంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా తమకు లేదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన కేసులో సీఐడీ విచారణకు జోగి రమేశ్ ఈరోజు హాజరయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ విచారణకు హాజరయ్యానని చెప్పారు.

వివరాలు 2లో..

## బీహార్‌లో అకాల వర్షాల బీభత్సం.. 80 మంది మృతి!

- బీహార్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్న అకాల వర్షాలు
- మృతుల సంఖ్యపై మంత్రి విజయ్ కుమార్ ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం




పెన్ పవర్ డెస్క్:అకాల వర్షాలు బీహార్ రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటివరకు 80 మంది మృతిచెందినట్టు ఆ రాష్ట్ర మంత్రి విజయ్ కుమార్ మండల్ శుక్రవారం తెలిపారు. అకస్మాత్తుగా వచ్చిన భారీ వర్షాలు, పిడుగుల వల్ల భారీగా ప్రాణనష్టం జరిగిందని చెప్పారు. అలాగే పంటలకు కూడా అపార నష్టం కలిగిందన్నారు. ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందని, బాధితులను అన్ని విధాలుగా

వివరాలు 2లో..

## నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

- వెల్లడించిన విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్
- ఉదయం 11 గంటలకు ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదల
- ఈ ఏడాది పరీక్షలకు ఇంటర్ ఫస్టియర్, సెకండ్ ఇయర్ కలిపి 10 లక్షలకుపైగా విద్యార్థులు హాజరు

వివరాలు 2లో..



## తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు

### ప్రకటించిన అమిత్ షా

- అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని వెల్లడి
- పళనిస్వామి సారథ్యంలో ఎన్నికలకు వెళతామన్న అమిత్ షా
- పొత్తు కోసం ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:తమిళనాడులో అన్నాడీఎంకే, బీజేపీ పొత్తు ఖరారు అయింది. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు కేంద్ర మంత్రి అమిత్ షా అధికారిక ప్రకటన చేశారు. పళనిస్వామి నాయకత్వంలోనే అన్నాడీఎంకే ఎన్నికలకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు.అన్నాడీఎంకే అధినేత పళనిస్వామి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలైతో కలిసి చెన్నైలో అమిత్ షా విలేకరుల

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఆ ముగ్గురి మౌనం... దేనికి సమాధానం

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వైసీపీలో ఆ ముగ్గురు అన్నీ తామే అన్నట్లు వ్యవహరించారు. దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న ఆ ముగ్గురు సీనియర్లు పార్టీ అధికారంలో ఉన్నంత కాలం గట్టిగానే చక్రం తిప్పారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్న ఆ దిగ్గజాలు గత ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంటి గడప దాటకపోతుండటం చర్చనీయాంశంగా మారింది. సడన్‌గా ధర్మాన సోదరులు, తమ్మినేని సీతారాంకి అంత రాజకీయ వైరాగ్యం ఎందుకొచ్చింది?.ఎన్నికలు వస్తుంటాయి.. పోతుంటాయి. పార్టీలు గెలుస్తాయి, ఓడిపోతాయి. ఒకప్పుడు పరాజయం పాలైన పార్టీల నేతలు పవర్‌లోకి రావడానికి పట్టుదలతో పావులు కదిపేవారు. కానీ ప్రస్తుతం రాజకీయాలు బాగా మారిపోయాయి. రాజకీయనాయకులు అధికారంలో ఉంటే ఒకలాగా.. లేకపోతే మరోలాగా వ్యవహారిస్తున్నారు . అధికారంలో ఉన్నప్పుడు అన్నిభోగాలు అనుభవించిన నాయకులు అధికారం లేకపోయేసరికి ప్రజలకు, పార్టీ శ్రేణులకు ముఖం చాటేసి తిరుగుతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో వైసీపీ నేతల పరిస్థితి అదే విధంగా తయారైంది.2019 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాలలో తొమ్మిది నియోజకవర్గాలను వైసీపీ కైవసం చేసుకుంది. అధికారం చెలాయించిన వైసీపీలో ఎక్కడ చూసినా అన్నీ తామే అనేలా వ్యవహరించిన సిక్కోలు జిల్లా బడా నేతలు .. మొన్నటి ఎన్నికలో ఓడిపోయేసరికి ఒక్కసారిగా.. పిన్‌డ్రాప్ సైలెన్స్ మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ ముఖ్యమంత్రి హోదాలో జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు నియోజకవర్గంతో తేడా లేకుండా ఆ బడా నేతలే అయనకి కుడి పక్క.. ఎడమ పక్క దర్శనమిచ్చేవారు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభంజనంలో వైసీపీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో తుడిచి పెట్టుకుపోయింది.అప్పటి దాకా రాజసం వెలగబెట్టిన మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, సిదిరి అప్పలరాజులతో పాటు అప్పట్లో స్పీకర్‌గా పనిచేసిన తమ్మినేని సీతారాంలు ఒక్కాసారిగా సైలెంట్ అయిపోయారు. అసలు రాజకీయాల్లో ఉన్నారా? లేదా ? అన్నట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో బలం అనుకున్నవారే బలహీనులుగా మారార%శీ%టూ సొంత పార్టీ వారే పెదవి విరుస్తున్నారు. ఆశలు పెట్టుకున్న నేతలే పార్టీకి భారంగా మారుతున్నారని విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీ కోసం వారు పనిచేయరు ..ఇంకెవరినీ పనిచేయనీయడం లేదని తెగ ఫీల్ అయిపోతున్నారు.నాడు వైసిపి అధికారంలో ఉండగా పదవులు అనుభవించిన నేతలే , నేడు పార్టీ కష్టకాలంలో దూరంగా ఉండటం తీవ్ర విమర్శల పాలవుతోంది. శ్రీకాకుళం జిల్లా రాజకీయాలలో ఉద్దండులుగా పేరున్న ధర్మాన సోదరులు , తమ్మినేని సీతారాం.. ఈ ముగ్గురు వైసిపికి బలం. సామాజికంగా , ఆర్థికంగా బలమైన పునాదులు ఉన్న నేతలు. ఎన్నో దశాబ్దాలుగా రాజకీయాలు నెరుపుతూ వస్తున్నారు. ఎన్నో ఆటుపోట్లు చవి చూసారు. ఐతే 2024 సార్వత్రిక ఎన్నికల తరువాత మాత్రం ఈ ముగ్గురు నేతలు వైసీపీని పట్టించుకోవడమే మానేశారంట.మరీ ముఖ్యంగా మాజీ మంత్రి ధర్మాన ప్రసాధరావు అసలు రాజకీయాలకే దూరంగా ఉంటున్నారు. కనీసం పార్టీ లీడర్స్‌కు కూడా అందుబాటులో ఉండటం లేదంట . ధర్మాన ప్రసాధరావు తిరిగి పోలిటికల్ గా యాక్టివ్ అవుతారో లేదో కూడా తెలియదు అంటున్నారు ఆయన అనుచరులు . తన మనసులో ఏం ఉందో బయటకు చెప్పడం లేదంట ధర్మాన ప్రసాదరావు. గత ప్రభుత్వంలో కీలక రెవెన్యూ శాఖ ను నిర్వహించారు. ఎన్నికల సమయంలో నిర్వేదంతో మాటాడిన ధర్మాన , రాజకీయాలలో కొనసాగాలని లేదని వైరాగ్యం ప్రదర్శించారు. దానికి తగ్గట్లే కూటమి ప్రభుత్వం వచ్చాక పల్లెత్తు మాటాడటం లేదు.మరో వైపు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం సైతం పోలిటికల్ మీటింగ్స్ కు , కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. కోద్ది రోజుల క్రింతం మీడియా ముందుకు వచ్చిన తమ్మినేని కుటుంబంలో ఆరోగ్యపరమైన ఇష్యూల కారణంగా దూరంగా ఉంటున్నానని తెలిపారు. దీంతో కొంత క్లారిటీ ఇచ్చినట్లు అయినా , ఆయన ప్రాతినిధ్యం వహించిన ఆమదాలవలస నియెజకవర్గం వైసపీ ఇంచార్జ్ పదవి చింతాడ రవికుమార్ కు కట్టబెట్టడంతో తమ్మినేని అధిష్టానం పెద్దలపై కినుక వహించారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మరో కీలకనేత వైసిపి ఆవిర్భావం నుంచీ పార్టీలో ఉంటూ అధినేత జగన్ కు నమ్మిన బంటుగా పేరుపడ్డ ధర్మాన కృష్ణదాస్ . వైసీపీ అధికారంలో ఉండగా డిప్యూటి సిఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆయన్ని జగన్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించారు. అయితే వైసిపి అధినాయకత్వం పిలుపునిచ్చే కార్యక్రమాలను ఏదో చేసాం అంటే చేసాం అన్నట్లు ధర్మాన కృష్ణదాస తూతూ మంత్రంగా కానిచ్చేస్తున్నారంట. జిల్లా కేంద్రంలో పార్టీకి కనీసం నిలువ నీడలేదంట. గతంలో రెండు మూడు చోట్ల ఆఫీసులు నిర్వహించిన వైసిపికి ఇప్పుడు శ్రీకాకుళంలో కార్యాలయమే లేకుండా పోయింది.కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక వైసీపీ మార్క్ కార్యక్రమం ఒక్కటంటే ఒక్కటి కూడ నిర్వహించలేదంట జిల్లాలో . వైసిసి కార్యకర్తలపై దాడులు జరుగుతున్నా పట్టించుకునే నాధుడు లేడంటూ ఆవేదన చెందుతున్నారు ద్వితీయ శ్రేణి నేతలు. ధర్మాన కృష్ణదాస్ పార్టీకి లాయల్ అంటూ మాటాడటం మినహా , పార్టీ బలోపేతానికి చేసింది శూన్యం అంటున్నారు సొంతపార్టీ నేతలు. ఇలా ఈ ముగ్గురు కీలక నేతలు గడప దాటకపోవడంతో క్యాడర్ నిరుత్సాహానికి గురౌతున్నారటఅధికారంలో ఉన్నప్పుడు అంతా తామే అన్నట్లు వ్యవహరించిన ఈ సీనియర్ నేతలు , నేడు పార్టీ ఇబ్బందులలో ఉండగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్లడం ఏంటని కార్యకర్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వయోభారం, ఆరోగ్య సమస్యలతో రాజకీయాలు వద్దనుకుంటే రిటైర్‌మెంట్ ప్రకటించాలని.. అప్పుడు పార్టీకి కొత్త నాయకత్వం దొరుకుతుందని క్యాడర్ అభిప్రాయపడుతోంది. అంతే కాని ఏదీ చెప్పకుండా, సైలెంట్‌గా ఉండిపోతే తమ పరిస్థితి ఏంటని కార్యకర్తలు మండిపడుతున్నారు.

# అంగరంగ వైభవంగా స్వామివారి తెప్పోత్సవం

- మొదటి పేజి తరువాయి

అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవం తొలగించడానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తారు. సాయంత్రం ప్రధాన హోమములు, దిగ్ దేవతా బలిహారణ, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. గౌతమీ గోదావరి నదీ పై స్వామి వారి తెప్పోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి శ్రీ చందన వెంకటేశ్వర స్వామి గౌతమి గోదావరి నదిపై విహరిస్తూ భక్తులను ఆశీర్వచనాలు అందించారు. స్వామి వారి తెప్పోత్సవంలో కొత్తపేట ఆర్డీవో శ్రీకర్ దంపతులు, ఆత్రేయపురం మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్) వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు దంపతులు దివ్య హారతి సమర్పించారు.స్వామివారి తెప్పోత్సవాని తిలకించడానికి వచ్చిన భక్తులు భక్తితో స్వామివారి తెప్పోత్సవానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమిషనర్ నల్ల సూర్యచక్రధర రావు, తెలిపారు. ఆత్రేయపురం ఎస్సై ఎస్. రాము తన సిబ్బందితో ఆలయ పరిసర ప్రాంతాలలో రక్షణ వలయం ఏర్పాటు చేశారు.



# నేడు ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదల

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలు శనివారం నాడు (ఏప్రిల్ 12న) విడుదల చేస్తున్నట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. ఉదయం 11 గంటలకు ఫలితాలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఒకేసారి ఫస్టియర్, సెకండ్ ఇయర్ ఫలితాలు రిలీజ్ చేస్తామన్నారు. ఫలితాల కోసం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ https://resultsbie.ap.gov.inతో పాటు మన మిత్ర నంబర్ 9552300009కు హాయ్ అని సందేశం పంపి తెలుసుకోవచ్చని మంత్రి అన్నారు. కాగా, ఈ ఏడాది ప్రథమ, ద్వితీయ సంవత్సరం కలిపి దాదాపు 10 లక్షలకుపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరైన విషయం తెలిసిందే. వీరంతా ఎప్పుడెప్పుడాని ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు.

# “భారతీయులకు ఇలా జరగాల్సిందే”

- మొదటి పేజి తరువాయి

సాగిన న్యాయ పోరాటం తర్వాత రాణా భారత్‌కు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.పాకిస్తాన్ ఆర్మీలో వైద్య అధికారిగా పనిచేసిన రాణా, ఆ తర్వాత ఇమ్మిగ్రేషన్ కన్సల్టెంట్‌గా మారాడు. బాల్య స్నేహితుడు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి సహాయం చేయడం ద్వారా ముంబై దాడులకు రాణా సహకరించాడని ఆరోపణలు ఉన్నాయి. దాడుల అనంతరం, రాణా “ భారతీయులు దీనికి అర్హులే... వారికి ఇలా జరగాల్సిందే” అని హెడ్లీతో చెప్పాడని, అంతేకాకుండా దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాదులను పాకిస్తాన్ అత్యున్నత సైనిక పురస్కారమైన నిషాన్-ఏ-హైదర్‌తో సత్కరించాలని రాణా కొనియాడాడని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సంభాషణలు రాణా-హెడ్లీ మధ్య జరిగినట్లు గుర్తించారు.

నిందితుడు డేవిడ్ హెడ్లీకి రాణా సహకరించాడని అభియోగాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రాణా అప్పగింత... 26/11 బాధితులకు న్యాయం చేకూర్చే దిశగా ఒక ముందడుగు అని పలువురు అభిప్రాయపడుతున్నారు. రాణా గురువారం నాడు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్నాడు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ), యూఎస్ మార్షల్స్ సర్వీస్ అధికారులు అతన్ని లాస్ ఏంజిల్స్ నుంచి ఢిల్లీకి తీసుకువచ్చారు. రాణా రాకతో, ఎన్ఐఏ అధికారులు అతన్ని అరెస్టు చేసి ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.

విచారణ కోసం రాణాను 18 రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది.లష్కరే తోయిబా, హర్కత్-ఉల్-జిహాదీ ఇస్లామీ (హుజీ) ఉగ్రవాద సంస్థలతో రాణా కుమ్మక్కై ముంబైలో దాడులకు పాల్పడ్డాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడుల్లో 166 మంది మరణించగా, 238 మందికి పైగా గాయపడ్డారు. లష్కరే, హుజీ సంస్థలను భారత ప్రభుత్వం ఉగ్రవాద సంస్థలుగా ప్రకటించింది.తహవ్వుర్ అప్పగింతపై హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ ఇది 26/11 దాడుల బాధితులకు న్యాయం చేకూర్చే దిశగా ఒక పెద్ద ముందడుగు అని అభివర్ణించారు. భారతదేశానికి ఇజ్రాయెల్ మాజీ రాయబారి మార్క్ సోఫర్ భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాలను ప్రశంసించారు. రాణా విచారణలో ముంబై దాడుల వెనుక ఉన్న కుట్రలను వెలికితీయవచ్చని, ఇంకా ఎవరెవరికి సంబంధం ఉందో తెలుసుకోవచ్చని ఎన్ఐఏ భావిస్తోంది.

# బీహార్‌లో అకాల వర్షాల బీభత్సం.. 80 మంది మృతి!

- మొదటి పేజి తరువాయి

ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నామని తెలిపారు. సీఎం నితీశ్ కుమార్ కూడా భారీ వర్షాల కారణంగా ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల పట్ల విచారం వ్యక్తం చేశారు. అటు రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు, ప్రతిపక్షనేత తేజస్వి యాదవ్ రాష్ట్రంలో అకాల వర్షాలు సృష్టిస్తున్న బీభత్సంపై ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా స్పందించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సరైన పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భారీ మొత్తంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగడం తీవ్రంగా బాధించిందని తేజస్వి యాదవ్ పేర్కొన్నారు. ఆకస్మిక వర్షాల

కారణంగా గోదుమ రైతులు తీవ్రంగా నష్టపోయారని, గోదాములలో దాచిన పంట కూడా నాశనమైందన్నారు. బాధిత రైతులకు ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వాలని, వారిని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారు?

- మొదటి పేజి తరువాయి

ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గతంలో తమ పార్టీ అధ్యక్షుడు జగన్ ను ఉద్దేశించి సభ్య సమాజం తలదించుకునేలా వ్యాఖ్యానించారని... ఆ వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ చంద్రబాబు ఇంటి వద్దకు వెళ్లి నిరసన చేపట్టామని... అప్పుడు తనపైనే టీడీపీ శ్రేణులు దాడి చేశాయని, తన కార్లను ధ్వంసం చేశారని తెలిపారు. అక్రమ కేసులతో తనను భయపెట్టలేరని అన్నారు. సీఐడీ అధికారులు ఎప్పుడు విచారణకు రమ్మన్నా హాజరవుతానని చెప్పారు.

ఎన్నాళ్లు రెడ్ బుక్ పట్టుకుని తిరుగుతారని జోగి ప్రశ్నించారు. ఏడాది తర్వాత రెడ్ బుక్ మడిచి ఎక్కడ పెట్టుకుంటారని అన్నారు. ఎల్లకాలం మీరే అధికారంలో ఉండరనే విషయం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. మంచి పాలన ఇస్తే ప్రజలు జై కొడతారని అన్నారు. ఇటీవల ఒక సర్వే వచ్చిందని... ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే కూటమిలోని 75 మందికి డిపాజిట్లు గల్లంతవుతాయని చెప్పారు. కడుపునిండా అన్నం పెట్టిన జగనన్నను వదిలి... పలావు పెడతానని చెప్పిన చంద్రబాబును నమ్మి ఓటేశామని 70 శాతం మంది ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. చంద్రబాబు కుర్చీ కోసం సొంత పుత్రుడు, దత్త పుత్రుడు పోటీ పడుతున్నారని చెప్పారు.

# చేబ్రోలు కిరణ్ ను నారా లోకేశ్ పోషిస్తున్నారు

**పెన్ పవర్ డెస్క్:**మాజీ ముఖ్యమంత్రి జగన్ భార్య భారతిపై దారుణ వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ ను మంత్రి నారా లోకేశ్ పోషిస్తున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు అన్నారు. వైసీపీ నేతలపై సుదీర్ఘ కాలంగా కిరణ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. పోలీసుల అదుపులో ఉన్న మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను కలిసేందుకు నల్లపాడు పీఎస్ కు అంబటి వచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మాధవ్ ను గత రాత్రి పోలీసులు ఎలా ట్రీట్ చేశారో తెలుసుకునేందుకు వచ్చానని అంబటి తెలిపారు. నల్లపాడు పీఎస్ నుంచి నగరపాలెం పీఎస్ కు మాధవ్ ను తరలిస్తామని పోలీసులు చెప్పారని వెల్లడించారు. కోర్టు ముందు ప్రవేశపెట్టే సమయంలో ఆయనను కలిసేందుకు అవకాశం కల్పిస్తామని చెప్పారని తెలిపారు.

# ముదురుతున్న వాణిజ్య యుద్ధం... అమెరికాపై 125 శాతం సుంకాలు విధించిన చైనా

- మొదటి పేజి తరువాయి

పెంచుతున్నట్టు చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. తమ ప్రయోజనాలను అమెరికా అణచివేస్తుంటే... తాము చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించింది. తాము కూడా చివరి వరకు పోరాడతామని తెలిపింది. మరోవైపు చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ మాట్లాడుతూ... అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు ఏకపక్షంగా ఉన్నాయని విమర్శించారు. ఎవరు ఎన్ని చేసినా తాము భయపడబోమని చెప్పారు. అమెరికాను ప్రతిఘటించడానికి యూరోపియన్ యూనియన్ తమతో కలిసి రావాలని అన్నారు. ప్రపంచ దేశాలకు వ్యతిరేకంగా వెళితే అమెరికా ఒంటరిగా మిగులుతుందని చెప్పారు. ఈ వాణిజ్య యుద్ధంలో చివరకు ఎవరూ గెలవరని అన్నారు.

అమెరికా విధించిన 145 శాతం సుంకాలు బెదిరింపులతో కూడినవని జిన్ పింగ్ విమర్శించారు. చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నిర్వహించాల్సి ఉందని చెప్పారు. అమెరికా ఏకపక్ష బెదిరింపులను కలసికట్టుగా ఎదుర్కోవాలని సూచించారు.

# వచ్చే వారం నుంచి రూపాయి ఖర్చు లేకుండా పట్టా రిజిస్ట్రేషన్

- మొదటి పేజి తరువాయి

రెండేళ్లలో ఇంటి పట్టా అమ్ముకునే హక్కు

వచ్చే వారం నుంచి ఇంటి పట్టాను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఒక్క రూపాయి ఖర్చుపెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రెండేళ్లలో పట్టాను అమ్ముకునే హక్కు కూడా మీకు వస్తుంది. దయచేసి ఎవరూ అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. మన ప్రాంతం అద్భుతంగా అభివృద్ధి చెందుతుంది. అన్ని రంగాల్లో మంగళగిరిని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దుతాం. ఇందుకు మీ అందరి సహకారం కావాలి. మంగళగిరి ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. మీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేస్తా.

**రెండో కేబినెట్ లో మీటింగ్ లోనే అది క్లియర్**

మంగళగిరి ప్రజల దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. రెండో కేబినెట్ మీటింగ్ లోనే ఇది క్లియర్ అయింది. ఈ నెల 13వ తేదీన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుంది. ఏడాదిలోగా పూర్తి చేస్తాం. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, భూగర్భ కరెంట్ అందిస్తాం. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. పార్క్ లు, చెరువులు అభివృద్ధి చేస్తాం. పిల్లలు ఆడుకునేందుకు క్రికెట్ టర్ఫ్ లు, బాస్కెట్ బాల్ కోర్టులు ఏర్పాటు చేస్తాం... అని లోకేశ్ వివరించారు.

# నితీశ్ మరికొన్ని రోజులు మాత్రమే సీఎంగా ఉంటారు

- మొదటి పేజి తరువాయి

మాత్రమే సీఎంగా ఉంటారని అన్నారు. నితీశ్ ను బీజేపీ మరోసారి సీఎంగా అంగీకరించదని చెప్పారు. ఆర్జేడీ, కాంగ్రెస్ లతో కలిసిన ఇండియా కూటమి తరపున గెలిచినా నితీశ్ సీఎం అయ్యే అవకాశం లేదని అన్నారు. నితీశ్ మరో 5 నెలలు మాత్రమే సీఎంగా ఉంటారని చెప్పారు. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీతో కలిసి నితీశ్ కుమార్ కు చెందిన ఆర్జేడీ పోటీ చేసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా... సీఎం పదవిని బీజేపీ వదులుకునేందుకు సిద్ధంగా లేదని చెపుతున్నారు. మరోవైపు వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్టు ప్రశాంత్ కిశోర్ తెలిపారు. రఘోపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేయబోతున్నట్టు వెల్లడించారు.

# తమిళనాడులో బీజేపీ-అన్నాడీఎంకే పొత్తు

- మొదటి పేజి తరువాయి

సమావేశం నిర్వహించారు. 1998లో అప్పటి ముఖ్యమంత్రి జయలలిత నేతృత్వంలో బీజేపీ, అన్నాడీఎంకే కూటమిగా ఏర్పడి లోక్‌సభ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విషయాన్నిఆయన గుర్తు చేశారు.ఈ పొత్తు కోసం అన్నాడీఎంకే ఎలాంటి షరతులు, డిమాండ్లు పెట్టలేదని అమిత్ షా తెలిపారు. అన్నాడీఎంకే అంతర్గత వ్యవహారాల్లో బీజేపీ జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు. ఈ పొత్తు రెండు పార్టీలకు లాభదాయకమని ఆయన అభిప్రాయపడ్డారు. సీట్ల కేటాయింపు వంటి అంశాలను త్వరలో నిర్ణయిస్తామని వెల్లడించారు. స్టాలిన్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని, ప్రజల దృష్టిని మరల్చేందుకు సనాతన ధర్మం, త్రిభాషా విధానం వంటి అంశాలను తెరపైకి తెస్తోందని అమిత్ షా విమర్శించారు.

# ఈ సైకోగాళ్లను నడిరోడ్డుపై ఉరితీసిన తప్పులేదు

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ అర్ధాంగి వైఎస్ భారతి రెడ్డిపై ఐ-టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ చేసిన అసభ్యకర వ్యాఖ్యల పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల స్పందించారు.భారతి రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి నీచపు వ్యాఖ్యలు తీవ్రవాదంతో సమానం... ఈ సైకో గాళ్లను నడిరోడ్డుపై ఉరి తీసినా తప్పులేదు అంటూ నిప్పులు చెరిగారు. తప్పుడు కూతలు కూసిన వెధవలను, రేటింగ్స్ కోసం ప్రోత్సహించే యూట్యూబ్ చానళ్లపై కఠిన చర్యలు ఉండాల్సిందేనని షర్మిల స్పష్టం చేశారు. “కూటమి ప్రభుత్వాన్ని సాటి మహిళగా డిమాండ్ చేస్తున్నాను. సమాజం ఇలాంటి మకిలి చేష్టలను హర్షించదు. ఏ పార్టీకి చెందిన వాళ్లయినా, వాళ్లు ఎంతటి వాళ్లయినా శిక్ష పడాల్సిందే. వ్యక్తిత్వ హననానికి పాల్పడే నీచపు వ్యవస్థ ఒక్క మన రాష్ట్రంలోనే ఉంది. ఈ విష సంస్కృతికి బీజం వేసింది వైసీపీ, టీడీపీలే. సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు పెట్టే సైతాన్ సైన్యానికి రెండు పార్టీలే ఆదర్శం. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఉచ్చం, నీచం, మానం, మర్యాద లేకుండా ప్రవర్తించారు. రక్త సంబంధాన్ని మరిచారు... రాజకీయ కక్షతో కుటుంబాలను రోడ్డు మీదికి లాగారు... మనిషి పుట్టుకను అనుమానించి రాక్షసానందం పొందారు... అన్యం పున్యం ఎరుగని పసిపిల్లలను సైతం లాగారు... అక్రమ సంబంధాలు అంటగట్టారు.

మీరు పెంచి పోషించిన కాలకేయులే ఇప్పుడు వ్యవస్థను భ్రష్టుపట్టించారు. ఈ దారుణ సంస్కృతిని వెలివేయడానికి అన్ని పార్టీలు ముందుకు రావాలి” అని షర్మిల పేర్కొన్నారు.

# రైస్ మిల్లును ప్రారంభించిన మంత్రి భరత్

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 11:**కైకరం శివారు దగ్గరపాడు గ్రామంలో అమర్నాథ్ వినాయక సాయి రైస్ మిల్ ఇండస్ట్రీ ని పరిశ్రమల శాఖ మంత్రి డీజే భరత్ శుక్రవారం ప్రారంభించారు. ప్రపంచ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు ఈ మిల్లును ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి ఇంచార్జి ఈతకోట తాతాజీ, నరిసే సోమేశ్వరరావు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# మహా నాయకులందరికీ ఆదర్శం
# మహాత్మా జ్యోతీరావ్ పూలే





కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 11 :**భారతదేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతీరావ్ పూలే అని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు.మహాత్మా జ్యోతిరావ్ పూలే 199 వ జయంతి ని పురస్కరించుకుని శుక్ర వారం స్థానిక జీజీహెచ్ సెంటర్ లోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, ఎంపీ సానా సతీష్ , ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), వివిధ సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలు జిల్లాలో ఘనంగా జరుపు కుంటున్నామన్నారు. సుమారుగా రెండు వందల సంవత్సరాల తర్వాత కూడా ఒక వ్యక్తిని గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరుపుకుటున్నామంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తో మనం తెలుసుకో వచ్చనన్నారు. జ్యోతిరావు పూలే స్పూర్తిని తీసుకొని యువత ముందుకు నడవాలని ఆయన సూచించారు. వెనుకబడిన వర్గాల విద్య కోసం, మానవ హక్కుల కోసం మహాత్మా జ్యోతి పూలే ఎంతో పోరాడారని ఆయన తెలిపారు. అత్యంత వెనుకబడిన కులాల వారి ని అభివృద్ధి పరిచేందుకు పూలే ఎంతగానో కృషి చేశారని కలెక్టర్ తెలిపారు.పార్లమెంట్ సభ్యులు సానా సతీష్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి మహాత్మా జ్యోతీరావ్ పూలే అని ఆయన తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తూ ఈరోజు 513 మంది లబ్ధిదారులకు వివిధ స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు అందించడం జరిగిందని ఆయన తెలిపారు.కాకినాడ స్మార్ట్ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ( కొండబాబు) మాట్లాడుతూ మహిళలకు విద్య ఎంతో అవసరమని అందరూ మాట్లాడుకుంటున్నా సమయంలో తన భార్యకు ముందుగా విద్యనందించి ఆమె ద్వారా మహిళల విద్య వ్యాప్తికి ఎన్నో సంస్థలు ఆయన స్థాపించారన్నారు. రెండు వందల సంవత్సరాల క్రితమే బడుగు బలహీనల వర్గాల అభ్యున్నతికి సామాజిక న్యాయం అనే కొత్త ఆలోచన విధానాన్ని తీసుకువచ్చారన్నారు. ఏ జాతి వల్ల భేదాలు రాకూడదని ఆయన సంకల్పించారన్నారు. ఈనాటికి ఆయన స్ఫూర్తిని తీసుకొని ముందుకు నడవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఆయన తెలిపారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అందరూ కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల కొరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు నడవాలని ఆయన అన్నారు. సమాజంలో అసమానతలు తొలగడానికి పూలే ఎంతో శ్రమించారని ఆ దిశగా ప్రభుత్వం అసమానతలు తొలగించేందుకు , సమాజంలో అందరూ సమానంగా జీవించే విధంగా కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఈ బీ సీ కార్పొరేషన్ ద్వారా 513 మంది లబ్ధిదారులకు వివిధ వ్యాపారాలు చేసుకునేందుకు 11 కోట్ల 86 లక్షల 44 వేల రూపాయల రుణాలను చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ అద్దంకి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య సంఘం డైరెక్టర్, బీసీ సంక్షేమ సంఘాల నేతలు , బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి వీలుగా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలి





నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల

**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్ 11:**సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శు క్రవారంనాడు మండల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు, రాజానగరం నియోజకవర్గం శాసనస భ్యులు బత్తుల బలరామకృష్ణ పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ కొత్తగా సీసీ రోడ్లు, గ్రామాల్లో మేజర్ డ్రైన్లు 3 అడుగులు లేదా 2 అడుగులు చిన్న చిన్న వీధుల్లో అడుగు డ్రైన్స్ ఉన్నాయి. ఈ డ్రైన్స్ అన్ని కూడా డి పి ఆర్ తయారుచేసి గ్రామాల వారీగా నాకు అందించాలని సెక్రటరీ లను ఆదేశించారు, నేను గ్రామాల్లో పర్యటనకు వెళ్ళినప్పుడు స్థానిక నాయకులు, గ్రామస్తులు ముఖ్యంగా డ్రైనేజి సమస్య అస్తవ్యస్తంగా ఉందని నా దృష్టికి తీసుకువస్తున్నారు, మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో ఎన్ని డ్రైన్లు ఉన్నాయి. అవి ఎంత దూరం ఉన్నాయి. అవి ఏ పరిస్థితుల్లో ఉన్నాయి, ఎక్కడెక్కడ కొత్తవి నిర్మించాలి అనే దానిపై నాకు సమగ్ర నివేదిక ను అందజేస్తే నేను సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. తెలిపారు ,

ఎంపీడీవో యం. భారతి, తాసిల్దార్ శ్రీనివాస్ , వ్యవసాయ శాఖ అధికారి కే సూర్య రమేష్ , జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.



# పూలే దంపతులు ఆదర్శనీయులు -మాజీ మంత్రి వనిత

**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 11.**

మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులు ఆదర్శనీయులని రాష్ట్ర మాజీ హోం మంత్రి తానేటి వనిత కొనియాడారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు గోపాలపురంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వనిత మాట్లాడుతూ పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన తో పాటు మహిళోద్ధరణకు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. దిగువ కులాల ప్రజలు సమాన హక్కులు పొందడానికి సత్య శోధక సమాజం ఏర్పాటు చేసి అన్ని వర్గాల, మతాల ప్రజలను అందులో భాగస్వాములను చేశారని పేర్కొన్నారు. ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు %స్త్రుఝు% ఖ్యాతి గడించారన్నారు. అటువంటి పుణ్య దంపతుల జయంతిని జరుపు కోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జడ్పిటిసికే లలిత, వైసీపీ నాయకులు కూసం రామ్మోహన్ రెడ్డి, పీతల ప్రసాద్ బాబు, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, గెడ అమ్మన్న బాబు, సాలి వేణు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ముఖ్య మంత్రికి ఘన స్వాగతం పలికిన చింతలపూడి యమ్ యల్ ఏ మరియు మంత్రి కొలుసు పార్థసారధి

**నూజివీడు, పెన్ పవర్, ఏప్రిల్ 11:**ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు అగిరిపల్లి లో పర్యటన లో భాగంగా ముఖ్యమంత్రి వర్యులకు పుష్ప గుచ్ఛం అందించగా ప్రతిగా ముఖ్యమంత్రి వర్యులు ఫల గుచ్ఛాన్ని శాసన సభ్యులు రోషన్ కుమార్ కు అందించారు,ఈ సందర్భంగా శాసన సభ్యులు నియోజకవర్గ అభివృద్ధి మరియు తాజా పరిస్థితులపై ముఖ్యమంత్రి ముచ్చటించారు అలాగే చర్చించిన అన్నీ విషయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమం లో శాసన సభ్యుల వెంట గృహ నిర్మాణా శాఖమంత్రి గౌ శ్రీ కొలుసు పార్థసారధి కూడా ఉన్నారు



# సీతారామ మందిరంలో శోభాయమానంగా శ్రీ పుష్పయాగం





**కాకినాడ .పెన్ పవర్ ఏప్రిల్ 11 :** స్థానిక సూర్యారావుపేట టూ టౌన్ సమీపంలో ఉన్న సీతారామ మందిరంలో శ్రీరామ నవమి సీతారాములు కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా చూసేవారికి చూడముచ్చటగొలిపే విధంగా గత ఐదురోజులు జరుగుతూ వచ్చాయి. గురువారం శ్రీరామ చంద్రమూర్తి,సీతాదేవి కళ్యాణ పర్వంలో చివరి అంకం శ్రీ పుష్ప యాగం (పవళింపు సేవ)కూడా కన్నుల విందుగా కళ్యాణ కర్తలు బాధం రవి,జ్యోతి దంపతులకు చేతులు మీదుగా వేడుక నిర్వహించారు.ముత్తైదువులు, పేరంటాళ్ళుగా ఆలయ కమిటీ సభ్యులే స్వామి తరపున పెళ్లి పెద్దలుగా మారగా ఆలయ ప్రధాన అర్చకులు భగవాన్ ఆచార్యులు బ్రహ్మ గా ఆద్యంతం సాంప్రదాయం ధోరణిలో శ్రీ పుష్ప యాగం స్వామి వారికి పవళింపు సేవ అద్భుతమైన రీతిలో ఔరా అనిపించే విధంగా నిర్వహించారు. సాక్ష్యాత్ ఆ సీతారాములు దివి నుండి భువికి వచ్చి పెళ్లి పీతలపై కూర్చున్న అనుభూతిని కల్గించింది. పురోహితుల మంత్రోచ్చారణ భక్తులను మంత్ర ముగ్దులను చేసింది.సర్వాంగ సుందరంగా అలంకరించిన పుష్పాలంకరణ ప్రత్యేకతను సంతరించుకుంది. కార్యక్రమం అనంతరం స్వామి అమ్మవార్లను ఊయలలో వేసి పాన్పు పై పవళింపజేయడం తో పుష్పయాగ కార్యక్రమానికి స్వస్తి పలికారు. అనంతరం పేరంటాల్లాకు,పెళ్లి పెద్దలకు దంపతుల తాంబూలం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ నాదేళ్ల నరసింహరావు,35 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గోపి శెట్టి బూరయ్యలు శ్రీపుష్పయాగ ఏర్పాట్లు పర్యవేక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నూకాలమ్మ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తలాటం నాని, పసుపులేటి వెంకటేశ్వర రావు, ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ కార్యనిర్వాహణాధికారి ఉండవిల్లి వీర్రాజు చౌదరి తదితరులు ఉన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**అల్లవరం, పెన్ పవర్, ఏప్రిల్ 11:** మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే 198 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి అల్లవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఇళ్ల శేషగిరిరావు నివాళులు అర్పించారు అనంతరం సామాజిక న్యాయం కోసం విద్యను అందరికీ అందించాలని మహాత్ర లక్ష్యంతో ఆయన చేసిన కృషి ఎప్పటికీ స్మరణీయంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి కృష్ణమోహన్ పరిపాలన అధికారి లక్ష్మణరావు ఈవో పి ఆర్ నాగేంద్ర పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

- జనసేనపార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సంయుక్త కార్యదర్శి బడే వెంకట కృష్ణ





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 11 :** అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావ్ పూలే అని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సంయుక్త కార్యదర్శి బడే వెంకటకృష్ణ అన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా కాకినాడ జనసేన పార్టీ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సెంటర్ వద్ద గల జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడే వెంకట కృష్ణ మాట్లాడుతూ సామాజిక న్యాయం మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే అని ప్రశంసించారు. చదువులతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు పూలే అని కొనియాడారు. సమాజంలో కుల వ్యవస్థ నిర్మూలన స్త్రీ పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక యోధుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని బడే వెంకట కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యురాలు ఏలేటి సోనీ ఫ్లోరెన్స్, జనసేన పార్టీ నాయకులు ఆట్ల సత్యనారాయణ,చోడిశెట్టి శ్రీమన్నారాయణ,36 వ డివిజన్ అధ్యక్షులు సుంకర సురేష్, పాలిక శివ,మండపాక దుర్గా ప్రసాద్, దారపు సతీష్ ,దారపు శిరీష ,చీకట్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాలు కూటమి ప్రభుత్వ ప్రాధాన్యాలు... నల్లమిల్లి...





**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 11:** అభివృద్ధి, సంక్షేమాలు ప్రభుత్వ ప్రాధాన్యాలుగా కూటమి పాలన సాగిస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నియోజవర్గ కేంద్రమైన అనపర్తిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనపర్తి హైస్కూల్లో 5 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసిన లాంగ్ జంప్, కోకో కోర్ట్ ను ప్రారంభించిన నల్లమిల్లి ప్రారంభించారు.
23 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టే లైబ్రరీ భవనానికి ఆయన శంకస్థాపన చేశారు. అనపర్తి లో ఉపాధి నిధులు 30,000వేల రూపాయలతో నిర్మించే పశువుల త్రాగు నీటి తోట్టె నిర్మాణానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు.
అనపర్తి జడ్పీ హైస్కూల్ లో పీఎం శ్రీ నిధులు 15 లక్షల రూపాయలతో నిర్మించిన కెమిస్ట్రీ ల్యాబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కర్రి శేషారత్నం, దత్తుడు శ్రీను, మహిళా శక్తి సభ్యులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మవరంలో మార్మోగిన అయ్యప్ప శరణు ఘోష.....







- 108 కలశాలతో , రథం పై ఊరేగిన అయ్యప్ప స్వామి....
- పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించిన అందరి బంధువులం అయ్యప్ప సేవకులం కమిటీ సభ్యులు....

**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 11 :** అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం గ్రామంలో అందరి బంధువులం అయ్యప్ప సేవకులం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ధర్మవరం శివాలయం నుండి 108 కలశాలతో పెళ్ళికాని యువతులు మరియు దాదాపు 1000 మంది మహిళలతో గ్రామం అంతా ఊరేగింపుగా కలశ ప్రదర్శన చేశారు. రథం పై అయ్యప్ప స్వామివారిని ఊరేగిస్తూ, సన్నాయి మేళాలతో అయ్యప్ప స్వామి శరణు ఘోషతో అంగ రంగ వైభవంగా గ్రామమంతా అయ్యప్ప స్వామిని ఊరేగించారు. అనంతరం 108 కలశాల నీళ్లతో మరియు 18 రకాల ద్రవ్యాలతో స్వామివారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను కూడా చేయడం జరుగుతుందని అయ్యప్ప భక్తులు, గ్రామ పెద్దల సహాయ సహకారాలతో అనారోగ్యం పొందిన బ్రాహ్మణ కుటుంబానికి చెందిన అమ్మాయికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని, మరికొన్ని అనాధా అశ్రమాలకు భోజనం, రాత్రి ఫలహారం ఏర్పాటు చేయడం జరిగిందని, జగ్గంపేట నుండి అన్నవరం వరకు రోడ్డు పక్కన ఉన్న యాచకులకు, వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు. ధర్మవరం నుండి అన్నవరం వరకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

- కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 11 :** కాకినాడ జిల్లా టిడిపి కార్యాలయములో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శుక్రవారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, టిడిపి నాయకులు పూలే చిత్రపటానికి నివాళులర్పించి జోహార్ జ్యోతిరావు పూలే అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు పూలే అని ప్రసంసించారు. చదువులతోనే సమన్యాయం,అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు అని చెప్పుకొచ్చారు. సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ,పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక యోధుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని టిడిపి నాయకులు కొనియాడారు.
ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు చిక్కాల రామచంద్రరావు, కాకినాడ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా, కాకినాడ రూరల్ నాయకులు నురుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరావు, తుమ్మల రమేష్ , ఎస్ సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లాబత్తుల అప్పారావు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ వమ్మి బాలాజీ, గదుల సాయిబాబా, చింతలపూడి రవి, వనపర్తి బద్రి , వినాయక్ తదితర నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన ర్యాలీ






**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్11:** కొత్తపేట మండలం వానపల్లి యూనిట్ బిళ్లకుర్రు సచివాలయం లో గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశము పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో పంచాయతీ గ్రామ సర్పంచ్ నెల్లి లక్ష్మీపతి రావు అధ్యక్షతన సమావేశం జరిపించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం సంబంధించి పి ఎం డి ఎస్ కిట్స్ నవధాన్యాలు పైన అవగాహన కల్పి కల్పించడం జరిగింది .అదేవిధంగా నవధాన్యాలు వేసుకోవడం వల్ల భూసారం పెరుగుతుందని అలాగే సేంద్రియ కర్బనం భూమి లోపల తయారవుతుందని పి ఎం డి ఎస్ వేయడం వల్ల అన్ని రకాల వేరు వ్యవస్థ వల్ల భూమి గుల్ల బారుతుందని ,అలా జరగడం వల్ల ఖరీఫ్ లో వేసే ప్రధాన పంటకు బలం చేకూరుతుందని, ఎక్కువ అధిక దిగుబడి సాధించడానికి ఉపయోగపడుతుందని తెలపడం జరిగింది. అదేవిధంగా ఐదు కేజీల నవధాన్యాల కిట్టు 450 రూపాయలుగా రేటు నిర్ణయించి బిళ్ళకుర్రు సచివాలయంలో ఉంచడం జరిగింది. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం పైన నవధాన్యాల సాగు పైన అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేయడం జరిగింది. వి.ఏ.ఓ.,వి.ఓ. రైతులు డ్వాక్రా మహిళలు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది హాజరు కావడం జరిగింది.

## విద్యా బాల మందిర్ లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





**కొత్తపేట, పెన్ పవర్, ఏప్రిల్11:** డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో జ్యోతిరావు పూలే 198 వ జయంతి సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ పూలే మహారాష్ట్ర లో సతార జిల్లాలో 1827 ఏప్రిల్ 11 తేదీన జన్మించారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసంస్కర్త . ఆయన భార్య సావిత్రి భాయి భారతదేశంలో మహిళ విద్యకు మార్గదర్శకులు. జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాలకు తోడుగా అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారని ఆయన నవంబరు 28 తేదీన 1890 లో స్వర్గస్తులైనారని గుర్తిచేసారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## సామాజిక న్యాయపితామహుడుపూలే

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జయంతి వేడుకలు



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11:** అణగారినవర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎంపీడీవో రాజు ఆధ్వర్యంలో నాయకులు, సిబ్బంది నివాళులు అర్పించారు. ఆధునిక భారతదేశంలో సామాజిక న్యాయం, మహిళా సాధికారత ఉద్యమాలకు ఆద్యుడు జ్యోతి బా పూలే అని ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అన్నారు. చదువుతోనే సమన్యాయం, అభివృద్ధి సాధ్యమని నమ్మిన మహాత్ముడు పూలే అని కూటమి నాయకులు వ్యాఖ్యానించారు. నాయకులు ఈదల నల్లబాబు, నాగిరెడ్డి స్వామి, సుంకర శ్రీరాములు,సూరపురెడ్డి సత్య,రావాడ సత్తిబాబు, మండలపరిషత్ కార్యాలయ సిబ్బంది ఏవో మెహెర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మొక్కులు ప్రస్థానం..





**అనపర్తి,పెన్ పవర్, ఏప్రిల్ 11**
సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అనపర్తి నియోజకవర్గానికి అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగిన ఎన్నిక సంగతి అందరికీ తెలిసిందే. ఆ ఎన్నికలలో నల్లమిల్లి 20 వేల పైచిలుకు ఓట్ల తో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఆ ఎన్నికలు గెలుపొందితే దేవుళ్లకు కొబ్బరికాయలు పడతామన్న అభిమానుల మొక్కులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. అనుపర్తి మండలం పెడపర్తి గ్రామంలో కొలువైయున్న కనకదుర్గమ్మ కు రామవరం గ్రామానికి చెందిన స్వర్గీయ కర్రి శ్రీనివాసరెడ్డి ( సాండ్ శీను), రామకృష్ణారెడ్డి గెలుపును కోరుతూ 108 కొబ్బరికాయలను మొక్కుకున్నారు. ఆ మొక్కును ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు శుక్రవారం తీర్చుకున్నారు. రామవరం సత్యవతి మల్లారెడ్డి కాలనీకి చెందిన కొరుప్రోలు అప్పారావు రామకృష్ణారెడ్డి గెలుపు పొందితే గ్రామంలోని సవిటి కాలువ సమీపాన కొలువైన వినాయకునికి 101 కొబ్బరికాయలు మొక్కుకున్నారు. ఆ
మొక్కును మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి సతీమణి సత్యవతి మొక్కు చెల్లించారు. ఈ కార్యక్రమాలలో నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, చింత సురేష్ రెడ్డి కూటమి నేతలు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే....ముదునూరి మురళీ కృష్ణంరాజు





**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 11 :**
సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, మానవతావాది మహాత్మా జ్యోతిరావు పూలే అని ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ నేత ముదునూరి మురళీ కృష్ణంరాజు అన్నారు. పూలే 198వ జయంతి సందర్భంగా ధర్మవరంలోని ఆయన నివాసంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు, యాళ్ల ఏసు, దొడ్డిపట్ల కృష్ణ, కోలా సూరిబాబు, తూపాటి బాబ్జి ,నల్ల వెంకటేష్ , బత్తిన సామ్యూల్ , అప్పారావు, శ్రీను, కన్నా ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే.

**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11:**బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే విశేష కృషి చేశారని మండలంలోని జొన్నాడ గ్రామానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు



అన్నారు.వారి ఆధ్వర్యంలో శుక్రవారం జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

# మహిళాభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావ్ పూలే...జూనియర్ సివిల్ జడ్జి కాటం భాను





**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 11 :** సామాజికతత్వవేత్త, సంఘసేవకుడు జ్యోతీరావ్ పూలే జయంతి వేడుకలను ప్రత్తిపాడు కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి కాటం భాను ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిరావ్ పూలే చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్జి కాటం భాను మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనకు, మహిళోద్ధరణకు జ్యోతిరావ్ పూలే విశేషంగా కృషి చేసి, సమాజంలో మార్పు తీసుకొని వచ్చారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పని చేసి, మహిళలకు విద్యను అందించేందుకు ప్రయత్నాలు సాగించి, ప్రసిద్ధి చెందారన్నారు. బాలికలు విద్యను అభ్యసించేందుకు పాఠశాలలను, వితంతువుల కోసం ఒక గృహాన్ని స్థాపించి, తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో మహిళా అభ్యున్నతికి కృషి చేసారన్నారు. సమాజంలో సగ భాగమున్న మహిళలు అభివృద్ధి చెందాలని, అందుకు వారు విద్యావంతులు కావాలని, మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలలను ప్రారంభించారన్నారు. స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని అభిప్రాయ పడ్డారన్నారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని భావించిన జ్యోతిరావ్ పూలే తన భార్య సావిత్రిబాయి పూలేని విద్యను అభ్యసించేందుకు పాఠ శాలలకు పంపి, మహిళలు విద్యను అభ్యసించాలని ప్రోత్సహించారన్నారు. వితంతువుల పునర్వివాహాలకు కోసం ప్రజల్లో చైతన్యం తీసుకొని వచ్చి, మహిళలకు అండగా జ్యోతిరావ్ పూలే నిలిచారన్నారు. అటువంటి మహనీయుడు నేడు మన మధ్య లేకపోయినప్పటికీ, వారి జన్మదినం రోజున వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యతని, జ్యోతిరావ్ పూలే సేవలను బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజులా చిట్టిబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి బొంగులూరి మధుబాబు , వైస్ ప్రెసిడెంట్ రమణం వీర వెంకట రావు, సహాయ కార్యదర్శి పలివేల నాగేంద్ర రాజు, బుగత వెంకట శివన్నారాయణ, పిల్లి బలరాముడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బత్తుల రవికుమార్, బాద జాన్ బాబు, రాయి శ్రీనివాసరావు, కూచిమంచి సూర్య ప్రకాశరావు, కిలపర్తి శ్రీనివాసు, బందారు నరసింహారావు, అవసరాల దేవి, మాదాల మంజుష, రేడ్డం వెంకటరెడ్డి, బెహరా లక్ష్మీ ప్రసన్న, జిగటాల కిషోర్, జోగ శివ ప్రసాద్ లు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులు ధర్నా





**దెందులూరు, పెన్ పవర్, ఏప్రిల్:11:**ఏలూరు జిల్లా దెందులూరు ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదుఅకాల వర్షంతో తడిచిన ధాన్యం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పోతునూరులో రైతులు, కౌలు రైతులు ధర్నా నిర్వహించడం జరిగింది, దెందులూరు లో జిపిఎస్ ఆప్షన్ సమస్యలు వెంటనే పరిష్కరించి మిల్లుల వద్దకు ట్రాక్టర్ల మీద రైతులు,కౌలు రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని, ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు అంటూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో దెందులూరు మండలం పోతునూరులో శుక్రవారం రైతులు, కౌలు రైతులు ధర్నా నిర్వహించారు,సాంకేతిక సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు,జిపిఎస్ ఆప్షన్ సమస్యతో అన్ని మిల్లుల వద్ద ధాన్యం ట్రాక్టర్లు అన్లోడ్ కాకుండా నిలిచిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ జీపిఎస్ సాంకేతిక సమస్య వలన మిల్లులు వద్దకు తీసుకు వచ్చిన ధాన్యం అన్లోడ్ చేయకపోవడం వలన అకాల వర్షం కురవడంతో రైతులు, కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు, ఏప్రిల్ ఒకటి నుండి కొనుగోలు కేంద్రాలు తెరుస్తున్నామని అధికారులు ప్రకటించినా పది రోజులు కావస్తున్న ఇంతవరకు పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాలు పనిచేయకపోవడంతో అన్నదాతలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు, మరోవైపు అకాల వర్షాల వలన కల్లాల్లో ఉన్న ధాన్యం తడిచిపోయి రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు, ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు, కొనుగోలు కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని కోరారు, తేమ శాతం నిబంధనలు సడలించాలని డిమాండ్ చేశారు,
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు గండి రాజా, మండల కార్యదర్శి సున్నా వెంకట్రావు, చల్ల బాలస్వామి, బుర్ర సత్యనారాయణ,జి.దుర్గారావు పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులతో సిసి డ్రైన్ నిర్మాణం

**లింగపాలెం, పెన్ పవర్, ఏప్రిల్:11:**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం లింగపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో బీసీ ఏరియా లో గ్రామ పంచాయతీ నిధుల తో నూతనంగా సీసీ డ్రైన్ నిర్మాణం ఈ కార్యక్రమం లో సర్పంచ్ తగరం హేమలత ఎంపీటీసీ భీమిరెడ్డి స్వరూప ఉప సర్పంచ్ చిలుకూరి సత్యనారాయణ రెడ్డి వార్డు మెంబర్ భీమిరెడ్డి సూర్య ప్రభాకర్ రెడ్డి వార్డు మెంబర్ అన్నవరపు కృష్ణ కుమారి గ్రామ పెద్దలు మోరంపూడి రంగారావు తగరం జయరాజు పంచాయతీ కార్యదర్శి సుగుణ రాజు పంచాయతీ సిబ్బంది కే ధర్మ రాజు ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు



# చింతలపూడి పరిధిలో ఎక్సైజ్ వారు మెరుపు దాడులు





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:11:**డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %c% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %c% ఎక్సైజ్ ఆఫీసర్ (డిపిఈఓ), ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రోహిబిషన్ %c% ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చింతలపూడి మండలం లో ఎక్సైజ్ నేరములు కొరకు నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా మెడిశెట్టివారిపాలెం గ్రామము కు చెందిన కదలి బాలాజీ,అను ఇద్దరు వ్యక్తి వద్ద నుండి ఒక లీటర్ నాటు సారాయి ను స్వాధీన పరచుకొని ,అతని పై కేసు నమోదు చేయడమైనదిఅలాగే పాత నాటు సారాయి కేసులో నిందితుడు అయిన టి .నర్సాపురం మండలం లో, మద్దాస్వవారిగూడెం గ్రామము నకు చెందిన కాకి సుబ్బారావును ఈ రోజు మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ టి.నర్సాపురం వారి ఎదుట 129 బి యన్ యస్ యస్ చట్టం ప్రకారం హాజరు పరచి బైండ్ ఓవర్ చేయడమైనదిఈ రోజు కామవరపుకోట మండలం లో ఈస్ట్ యడవల్లి గ్రామం పోవు దారి సమీపమున వ్యవసాయ మార్కెట్ చెక్ పోస్ట్ వద్ద నాటు సారాయి ,మాదక ద్రవ్యాలు నిర్మూలన దిశగా అవగాహన కొరకు భారీ హోర్డింగ్ ను ఏర్పాటు చేయడమైనది అలాగే నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి స్టేషన్ పరిధి లో పలు నాటు సారాయి కేసులలో బెల్లం సరఫరా క నిందితుడు అయిన కామవరపుకోట మండలం ఈస్ట్ యడవల్లి గ్రామము కు చెందిన ,భాస్కర శ్రీ సాయి రంగ ప్రకాష్ ను మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కామవరపుకోట తహసిల్దార్ వారి ముందు ఇది వరకు 129 బి యన్ యస్ యస్ చట్టం ప్రకారము సత్ప్రవర్తన తో మెలుగుతానని బైండ్ ఓవర్ బాండ్ జారీచేయగా , సదరు బాండ్ ను ఉల్లంఘించి సదరు కేసు మరియు కొత్తగా నాటు సారాయి కేసు లో బెల్లం సరఫరా నిందితుడు గా పట్టుబడినందున సదరు బైండ్ ఓవర్ బాండ్ ను ఉల్లంఘించినందుకు గాను ఆమెకు జరిమానా ఆరువేలు చెల్లించవలసినదిగా మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ కామవరపుకోట వారు నోటీస్ జారీ చేయడమైనది.
ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్, జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు.

# సొసైటీ పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన పోలవరం యమ్ యల్ ఏ చిర్రి బాలరాజు





**కొయ్యలగూడెం, పెన్ పవర్, ఏప్రిల్:11:**ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండల అరిపాటిదిబ్బలు నందు నూతంగా నిర్మించిన సొసైటీ పెట్రోల్ బంక్ ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమనుగు రవి, జిల్లా జోనల్ కమిటీ చోడి పిండి సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి ముద్దు తేజ,మండల ప్రెసిడెంట్ తోట రవి, టౌన్ ప్రెసిడెంట్ మాదేపల్లి శీను గారు, మాజీ ఏ యమ్ సి చైర్మన్ పారేపల్లి రామారావు, జడ్పిటిసి దాసరి శ్రీలక్ష్మి, టిడిపి ఆర్గనైజర్ సెక్రటరీ గంగిరెడ్డి మేఘలాదేవి, కొయ్యలగూడెం బ్రాంచ్ డిసిసిబి మేనేజర్ కనకమహాలక్ష్మి,మండల యన్ డి ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు,సొసైటీ వారు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగడవరం లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:11:**ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామం లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఈరోజు ప్రగడవరం లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రగడవరం గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ మరీదు వెంకట్రావు,
నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ జిల్లా కన్వీనర్ కొప్పెర్ల నాగరాజు, ఎక్స్ ఎంపీటీసీ కొనకల్ల వీర్రాజు, నియోజకవర్గ నారా లోకేష్ యువజన ఫౌండేషన్ కార్యదర్శి చక్రపు మారేశ్వరరావు, చిమట వెంకటేశ్వర్రావు,నిమ్మల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణతో పంచాయతీలకు సంపద పెంచండి





● ఏలూరు డి ఎల్ పి ఓ చంద్రశేఖర్

**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 11:** గ్రామాలలో సంపద కేంద్రాలలో వర్మి ఎరువు తయారు చేయడం ద్వారా గ్రామ పంచాయతీలకు ఆర్థిక పనిపుష్టిత చేకూరుతుందని ఏలూరు డివిజన్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్ అన్నారు.ఘన వ్యర్థాల నిర్వహణపై ఏలూరు, పెదపాడు మండలాల కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం పెదపాడు మండలం పెదపాడు సంపద కేంద్రం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి ఎల్ పి ఓ అధ్యక్షత వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు వనరులు సమకూర్చుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు 2016లో సంపద కేంద్రాలను టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసింది అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇవి నిరుపయోగంగా మారాయి అన్నారు. వీటిని వినియోగంలోకి తేవ డానికి ఒక్కో సంపద కేంద్రానికి రూ. ఎనిమిది లక్షల నుండి 14 లక్షలతో నిర్మించాలన్నారు.
పారిశుద్ధ్య కార్మికులను హరిత రాయబారులుగా నియమించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీడీవో వెన్న శ్రీలత, పెదపాడు ఎండిఓ అనిల్ జమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయబార్లు సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు చేర్చిన చెత్తను కృత్రిమ ఎరువుగా తయారీకి ప్రభుత్వం యంత్రాలు ఏర్పాటు చేసిందన్నారు. వర్మీ కంపోస్ట్ తయారు చేసి రైతులకు విక్రయించి సంపద సృష్టించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంచేందుకు, పంచాయతీలకు ఆదాయ వనరులు సమాకూర్చందుకు ఏలూరు, పెదపాడు మండలాల కార్యదర్శులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయం మేరకు గ్రామాలను పరిశుభ్రంగా ఉండాలన్న లక్ష్యంతో ఇళ్ల నుండి సేకరించిన తడి పొడి వ్యర్థాలను సంపద కేంద్రాలకు తరలించకుండా రహదారులు వెంబడి పడేస్తున్నారని, మరికొన్నిచోట్ల చెత్తకు నిప్పు పెడుతున్నారని, దీనివలన పర్యావరణ కాలుష్యంతో పాటు పాలచారులు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సేకరించిన చెత్తను క్లాప్ మిత్రాలు సంపద కేంద్రాలకు తరలించే విధంగా పంచాయతీ కార్యదర్శులు లు శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీడీవో వెన్నా శ్రీలత, పెదపాడు ఎంపీడీవో అనిల్ జమ, ఏలూరు మండలం మాదేపల్లి పంచాయతీ కార్యదర్శి సుమలత, శ్రీపర్రు కార్యదర్శి పౌల్, మల్కాపురం కార్యదర్శి జగదీష్ చంద్ర ప్రసాద్, చాటపర్రు కార్యదర్శి శ్రీనివాస వర్మ, కోటేశ్వర దుర్గాపురం కార్యదర్శి బెనర్జీ, పెదపాడు మండలం పెదపాడు పంచాయతీ కార్యదర్శి డి వినోద్ కుమార్, అప్పన్న వీడు కార్యదర్శి సిహెచ్ పద్మారావు, ఏపూరు కార్యదర్శి వీర శివయ్య, తోట గూడెం కార్యదర్శి ఎం వెంకటేశ్వరరావు, వట్లూరు కార్యదర్శి మేక శ్రీనివాస్, పాత ముప్పర్రు కార్యదర్శి మీ భవాని, వీరమ్మ కుంట కార్యదర్శి శ్రావణ్య, ఏలూరు పెదపాడు మండలాల సచివాలయాల సిబ్బంది, క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళులు



**గోకవరం , పెన్ పవర్,ఏప్రిల్ 11:** మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి, రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకటరెడ్డి, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 1827 ఏప్రిల్ 11 తేదీన మహారాష్ట్ర పూణే నగరంలో జ్యోతిరావు పూలే జన్మించారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యుదయకు అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలకు సమాన హక్కుల కోసం విశేష కృషి చేసిన సంఘసంస్కర్త అని కొనియాడారు. అనంతరం మట్టా మంగరాజు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సంఘ సంస్కర్తగా అనేక పోరాటాలు చేశారన్నారు. ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, ఉంగరాల అధివిష్ణు, పసల గణేష్, ఉంగరాల మణిరత్నం పద్దరాజు, రామసేన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అను మాతృ రక్ష ద్వారా గర్భిణీ స్త్రీల ఆరోగ్య రక్షణ

● ఫిజియోథెరపిస్ట్ సాయి సీత





**ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 11:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలికి చెందిన అనూస్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ భద్ర గర్భిణీ దినోత్సవం (సేఫ్ మదర్ హుడ్ దినోత్సవం) సందర్భంగా నేటి నుంచి ఆరోగ్య సమాజానికి ఆరోగ్య బిడ్డ అనే నినాదంతో గర్భిణీ స్త్రీల ఆరోగ్యం కోసం ఆరోగ్య మాతృ రక్ష అనే కార్యక్రమాన్ని ఫిజియోథెరపిస్ట్ సాయి సీత, శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యవంతమైన బిడ్డను సులువుగా ప్రసవించడానికి సులువైన వ్యాయామాన్ని నేర్పించారు. అనంతరం పోషక విలువలు ఉన్నటువంటి పళ్ళు, డ్రై, ఫ్రూట్స్, బియ్యం, నిత్యవసర సరుకులు, చీరలను గర్భిణీ స్త్రీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అను సంస్థ సభ్యులు అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పైలా వర్ధంతి సభను జయప్రదం చేయండి



**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 11:** శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, అజ్ఞాత సూర్యుడు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నేత పైలా వాసుదేవరావు వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని రామవరం భగత్ సింగ్ నగర్ లో శు క్రవారం నిర్వహించిన సమావేశంలో 15వ వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కమిటీ సభ్యులు మరుకుర్తి ఏసుబాబు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా పలాసలో ఈనెల 13న జరగనున్న వర్ధంతి సభకు అందరూ తరలివచ్చి జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా నాయకులు గంట బాలరాజు, రైతు కూలి సంఘం జిల్లా నాయకులు దుర్గాడ అప్పారావు, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సభ్యులు దార్ల వీరభద్రరావు, మహిళా సంఘ నాయకులు బుజ్జమ్మ, రాజు, వీరలక్ష్మి, మణి, వెంకటలక్ష్మి, బుల్లెమ్మ, సత్యవతి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వనరుల్లో భూమి కీలకం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,ఏప్రిల్ 11:** భారతదేశంలో మనం వినియోగించుకునే ముఖ్యమైన వనరుల్లో భూమి చాలా కీలక మైందని డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి అన్నారు.
రాష్ట్రంలో రీ సర్వే పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న తాడేపల్లిగూడెం ప్రజల అభిప్రాయాలు తెలుసుకు నేందుకు శుక్రవారం పట్టణంలోని 23వ వార్డులో కేంద్ర బృందం పర్యటించింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కేంద్ర ప్రభుత్వ ఐ.ఎఫ్.ఎస్ అధికారి డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ జాయింట్ సెక్రటరీ కునాల్ సత్యార్థి, ఐఏఎస్ అధికారి నిరంజన్ కుమార్ సుదాన్షు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడుతూ రీ సర్వే చేయడం వల్ల మీకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడ్డాయా, ఎలాంటి ప్రయోజనాలు కలిగాయి అని ప్రజల నుండి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో పలువురు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ అధికారులు రీ సర్వే పై మాకు ముందుగా అవగాహన కల్పించడం వలన సర్వే కి సహకరిం చటం జరిగిందని, మాకు ఎటువంటి ఇబ్బందులు కలగలేదని తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ విద్యులత, సర్వే డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కుమార్, రాజమండ్రి రీజినల్ డైరెక్టర్ బాలస్వామి, ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా సర్వే అధికారులు కె.జాషువా, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, తాడేపల్లి గూడెం తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, పెంటపాడు తహసిల్దార్ ఎం.సీతారత్నం, రెవిన్యూ, సర్వే మున్సిపల్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా 17 వ వార్షికోత్సవ దినోత్సవం




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 11:** జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆద్వర్యంలో 17వ వార్షికోత్సవ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి తరువాత భారతీయ సామాజిక సంస్కర్త జ్యోతిరావ్ పూలే మరియు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ వారి జయంతిని పురస్కరించుకుని వారి చిత్ర పటాలకు పూలమాలతో నివాళులు అర్పించారు. ఈ కళాశాల స్థాపించడానికి ముఖ్య కారకులు గౌరవ అతిదులు మాజీ ప్రిన్సిపల్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వి.పాపయ్య శాస్త్రి మాట్లాడుతూ ఈ కళాశాల రావడానికి తాను చేసిన కృషి గురించి, నాటి కళాశాలకు నేటికీ కళాశాలకు ఉన్న మౌలిక సదుపాయాలలో వ్యత్యాసాన్ని గురించి వివరించారు. అలాగే విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యతను, విద్య ద్వారా జీవితాలను మెరుగుపరచే విధానాలను తెలియజేస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన ఆశీస్సులను విద్యార్థులకు అందించారు. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యా ఫలితాలలో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ముఖ్య మరియు గౌరవ అతిథుల చేతులమీదుగా బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు, ఐ. క్యూ.ఏ. సి కో–ఆర్డినేటర్ పి.వి.వి.సత్యనారాయణ, అకడెమిక్ కో–ఆర్డినేటర్ పి. విశ్వశ్వర్, అధ్యాపకులు, ఇతర అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదాయ పెంపుదలకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి

### కాకినాడ జిల్లా కలెక్టర్షన్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 11 :** వ్యవసాయ అనుబంధ శాఖలు , ఇతర సంబంధిత ప్రభుత్వ విభాగాలు ఆదాయ పెంపుదలకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సంబంధిత అధికారులను కాకినాడ జిల్లా కలెక్టర్
షన్మోహన్ సగిలి అధికారులకు సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ కలెక్టర్ షన్మోహన్ సగిలి వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల అధికారులు, సంబంధిత రైతులతో ఒక్కరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్థిక సుస్థిరతకు దోహదపడే విధంగా ఆయా శాఖల పరిధిలో ఉపాధి యూనిట్ల స్థాపనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.
వ్యవసాయ అనుబంధ రంగాలు, లాభదాయక పంటల సాగు, సేవారంగాలు, ఉత్పత్తి రంగాల్లో యూనిట్ల ఏర్పాటుతో అధిక ఆదాయ అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.
వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ వినియోగం ద్వారా ఖర్చు తగ్గడంతో పాటు దిగుబడి పెరుగుతుందని, పని సులభంగా జరుగుతుందని ఆ విధంగా రైతులకు శిక్షణ ఇచ్చి వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. వరిలో సన్న రకాలు సాగును ప్రోత్స హించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఉద్యానవన పంటలు ప్రోత్సాహానికి తగిన చర్యలు తీసుకోవాలని ఉద్యానవన పంటలలో దిగుబడిని పెంచే రకాలను రైతులకు అందించడంతోపాటు వాటికి సస్యరక్షణ చర్యలు పై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో మెట్టు ప్రాంతాల్లోని రైతులకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం ద్వారా పండ్ల తోటలకు తక్కువ నీటితో ఎక్కువ పంటలు సాగు చేసే విధంగా ,ఎక్కువ దిగుబడి పొందే విధంగా రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లాలో పశువుల దానా నిమిత్తం ప్రభుత్వ భూములలో పచ్చి గడ్డి పెంచడంతోపాటు పశువులకు అవసరమైన ఎండి గడ్డి ఇతర దాన మిశ్రమాలను అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు.
పామాయిల్ గెలలను రవాణా చేయడానికి రోడ్లు ఏర్పాటు చేయాలని సంబంధిత రైతులు కలెక్టర్ ను కోరారు. ఇతర పంటలలో కోతుల బెడద సమస్యను పరిష్కరించాలని, ఆయిల్ ఫామ్ రైతులు గెలలు రవాణా, కోతకు ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. గొర్రెలు మేకలు కు ఫెన్సింగ్ సబ్సిడీపై ఇవ్వాలని రైతులు కలెక్టర్ ను కోరారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయకుమార్ , పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ మల్లికార్జునరావు, మైక్రో ఇరిగేషన్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జీవివి ప్రసాదరావు ఇతర శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## తామరాడ తెలుగు ఉపాధ్యాయుడు విజయరత్నం కు డాక్టరేట్ ప్రదానం.

● పలువురు ఉపాధ్యాయులు హర్షం.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 11:** కిర్లంపూడి మండలం తామరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న తిరగటి విజయరత్నంకు గౌరవ డాక్టరేట్ వరించింది. ఏప్రిల్ 11 మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఎపి కైజో ప్రాఫిటిక్ బైబిల్ యూనివర్సిటీ సౌత్ ఆఫ్రికా వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న వందన యూత్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పులి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం విశాఖపట్నంలో విజయరత్నంకు గౌరవ డాక్టరేట్ బిరుదును ప్రధానం చేశారు. విజయరత్నం తామరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పని చేస్తూ, తన పద్య, వచన, శతక రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరచడమే కాకుండా, పలు సామాజిక, సేవా తత్పరత కలిగి ఉండడంతో విజయరత్నంకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగిందని వందన యూత్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పులి ప్రసాద్ ఈ సందర్భంగా తెలియజేశారు. గౌరవ డాక్టరేట్ ను అందుకున్న విజయ రత్నాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ కృష్ణ,స్టాప్ సెక్రటరీ, బి. నూకరాజు, ఉపాధ్యాయులు రామ్మోహన్, పలు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

## బొరుసు మంగన్న ఆశయ సాధనకు కృషి చేయాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 11:** బొరుసు మంగన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు మండల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. తాడేపల్లిగూడెం మండలం దండగర్రలో బొరుసు మంగన్న స్థూపం వద్ద విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమ సమాజం నిర్మాణం కోసం ఆవిర్భవించిన సిపిఐ సిద్ధాంతాలకు ఆకర్షితుడయిన బొరుసు మంగన్న ఎన్నో భూ పోరాటాల్లో పాన్నారని గుర్తు చేశారు. నాటి కమ్యూనిస్టు ఉద్యమాల్లో జిల్లాలో మొట్టమొదటి సారిగా ఎర్ర జెండా ఎగిరిన గ్రామం దండగర్రని, నాటి బ్రిటిష్ లెక్కల్లో దండగర్ర రెడ్ విలేజీగా వినుతికెక్కిందని మండల నాగేశ్వరరావు తెలిపారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బొరుసు నాటి కమ్యూనిస్టు ఉద్యమాల్లో కీలకంగా పనిచేశారని, కమ్యూనిస్టులపై నిషేధం ఉన్న రోజుల్లో పార్టీకి కొరియర్ గా పనిచేశారని తెలిపారు. కొన్నాళ్ళు రహస్య జీవితం గడిపారని, తెలంగాణ సాయుధ పోరాటం, రైతాంగ ఉద్యమాల్లో పాల్గొన్నారని కొనియాడారు. చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య వంటి కమ్యూనిస్టు అగ్రనేతలు కూడా దండగర్రలో ఆశ్రయం పొందారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చాక కమ్యూనిస్టులపై నిర్బంధకాండ కొనసాగిందని ఆ నేపథ్యంలో పోలీసులు బొరుసు మంగన్నను కాల్చి చంపారని వివరించారు. ఆయన పోరాట పటిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకం కావాలని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామ కార్యదర్శి కర్రి సోమేశ్వరరావు, మహిళా సమాఖ్య నాయకులు వడ్డాది మేరి, నాగరాజు, నాగలక్ష్మి, నేరిని మురళి, బందెల తాతయ్య, ఎడ్లపల్లి వెంకట్రావు, ఎడ్లపల్లి సత్యనారాయణ, పిండి కరుణాకర్, మద్ది సోమేశ్వరరావు, మద్ది సుబ్బారావు, గిద్దా బాబి , గాలి రమేష్, పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యా విధానానికై పోరాడుదాం




**జగ్గంపేట, పెన్ పవర్, ఏప్రిల్ 11:** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా జగ్గంపేటలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పి డి ఎస్ యు విజృంభణ ) ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు విజృంభణ రాష్ట్ర కన్వీనర్ కడితి సతీష్ మాట్లాడుతూ సుప్రసిద్ధ భారతీయ సామాజిక కార్యకర్త, ఆలోచనపరుడు, కుల వ్యతిరేక సంఘసంస్కర్త మరియు రచయిత, పూలే అంటరానితన నిర్మూలన కోసం పని చేశాడని, మహిళలు మరియు అనగారిన కులాల ప్రజలలో విద్యా వ్యాప్తికి తన కృషిని కొనసాగించాడన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తితో వాళ్ళ ఆలోచన విధానాలను ముందుకు తీసుకునిపోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మర్ స్టోరేజి ట్యాంకులు, పశువుల చెరువులను పూర్తి స్థాయికి నింపాలి

జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 11 :**
రానున్న మూడు నెలల త్రాగునీటి అవసరాల నిమిత్తం జిల్లాలోని అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులు, పశువుల చెరువులను పూర్తి స్థాయికి నింపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆర్ డబ్ల్యు ఎస్, పంచాయితీ, జిల్లాపరిషత్, పాడా అధికారులతో వేసవి కార్యాచరణ ప్రణాళికల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవిలో జిల్లాలోని ఏ ఆవాసంలో ప్రజలకు, పశు సంపదకు త్రాగునీటి కొరత సమస్య కలుగకుండా మందస్తు చర్యలు చేపట్టాలని ఆయన గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్లను ఆదేశించారు. కాలువల ద్వారా ఇరిగేషన్ అవసరాలకు నీటి సరఫరాను ఈ నెల 15వ తేదీతో ముగించి, తదుపరి కాలువల క్లోజర్ వరకూ త్రాగునీటి అవసరాల కోసమే నీరు సరఫరా చేయడం జరుగుతుందని, ఈ 20 రోజుల కాలంలో జిల్లాలోని అన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులను,పశువుల చెరువు గరిష్ట మట్టానికి నింపాలని ఆదేశించారు. అన్ని త్రాగునీటి వనరులను క్లోరినేట్ చేసి, నీటి నాణ్యతను పరిరక్షించాలని, 12.22 లక్షల అంచనాతో బోర్లు, పంపుల పునరుద్దరణ,ఇతర మరమ్మత్తుల కొరకు పనులను అత్యంత ప్రాధాన్యతగా చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే జల్ జీవన్ మిషన్ క్రింద ప్రతిపాదించిన పనులను వేగవంతం చేయాలన్నారు.జిల్లాలోని ఏ ఆవాసంలో త్రాగునీటి సరఫరా సమస్య ఎదురైనా ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు,యండిఓలు తక్షణ స్పందించి పరిష్కరించాలని, వీరిని సమన్వయ పరిచేందుకు జిల్లా పంచాయితీ అధికారికి పర్యవేక్షణ అప్పగించామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారి వి.రవికుమార్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, పాడా ప్రోజెక్ట్ డైరక్టర్ చైత్రవర్షిణి, ఆర్డబ్ల్యూఎస్ ఇన్చార్జి ఎస్ఈ సిహెచ్.ఎన్.వి.ఎస్.కృష్ణారెడ్డి, డిఈలు,ఏఈలు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జడ్పీ స్కూల్లోకిశోరి వికాసం కార్యక్రమం...



అడ్డతీగల, పెన్ పవర్, ఏప్రిల్ 11బీ స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో అడ్డతీగల సీడీపీవో సిహెచ్ లక్ష్మి ఆధ్వర్యంలో కిశోరి వికాశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులు మంచి నడవడికతో మెలగుతూ, చక్కని విద్యాభ్యాసం కొనసాగించాలన్నారు. బాలురు చిన్న వయసులో ద్విచక్ర వాహనాలు నడపడం నేరమన్నారు. బాలికలు 18ఏళ్ళు నిండకుండా వివాహం చేసుకోరాదన్నారు. చక్కాగా చదువుకుని మంచి ఉద్యోగం సంపాదించాలన్నారు. అలాగే మండలంలో పలు పాఠశాలలోకిశోరి వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.
కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది వై.సుధ, పావని, స్వర్ణ కుమారి, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



**కాజులూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11:** కాజులూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు శు క్రవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. పదో తరగతి హాల్ టికెట్ తో ఇంటర్ ప్రవేశానికి అనుమతి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కళాశాలలో ఎంపీసీ,బైపిసి,ఎం ఇ సి,హెచ్ఇసి, సీఈసీ తదితర గ్రూపులు ఇంగ్లీష్, తెలుగు మీడియంలో బోధించడం జరుగుతుందన్నారు.డిజిటల్ తరగతులతో పాటు,నీట్, వివిధ పోటీ పరీక్షలకు తర్ఫీదు, మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కళాశాలలో మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్య నోటు పుస్తకాలు విద్యార్థులకు అందజేయడం జరుగుతుంద న్నారు. అంతేకాక కళాశాలలో చదువుతున్న మెరిట్ విద్యార్థులకు వివిధ రకాల స్కాలర్ షిప్ లు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, స్టూడెంట్స్ తల్లి దండ్రులను ప్రిన్సిపాల్ కోరారు.ప్రభుత్వ కళాశాలను బలోపేతం చేసేందుకు తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ప్రభుత్వ కళాశాలలో మరింత ప్రతిభను పెంచేందుకు కళాశాల సిబ్బందితో కరపత్రాలు పంపిణీ చేస్తూ,శీల,మంజేరు, కాజులూరు తదితర గ్రామాలలో అధ్యాపక బృందం పర్యటించారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు





### జిల్లా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మట్టపర్తి సూర్య చంద్ర రావు.

**కొత్త పేట పెన్ పవర్ ఏప్రియల్ 11 :**భారత దేశ బీసీ కులాల ఆరాధ్య దైవం మహాత్మా జ్యోతి రావు పూలే 198 జయంతి వేడుకలు అంబేద్కర్ కోనసీమ జిల్లా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మట్టపర్తి సూర్య చంద్ర రావు,ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
భారతీయ గీత కులాల సమాఖ్య అధ్యక్షుడు దాసరి వీర వెంకట సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాయుడు శ్రీ రామ చంద్ర మూర్తి, బీసీ చైతన్యవేదిక జాతీయఅధ్యక్షుడు వీరవల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి అరిటికట్ల త్యాగ రాజాచారి, బీ.సి. చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు మట్టపర్తి మురళీ కృష్ణ, బీసీ నాయకులు, సాన బోయిన అర్జున రావు, బీసీ ఉద్యోగుల అధ్యక్షుడు పితాని నాగేశ్వరరావు, బీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పూలే ను ఆదర్శంగా తీసుకుని తెలుగు రాష్ట్రాలలో బీసీలకు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా,సాంస్కృతికం గా ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఇటీవల బీహార్లో కుల గణన నిర్వహించిన తర్వాత బీసీ లు 63 శాతం ఉన్నట్లు తేలింది. అంటే ఉభయ తెలుగు రాష్ట్రాలలో సుమారు 60 శాతం వరకూ బీసీ లుఉన్న సరైన ప్రాధాన్యత ఇవ్వట్లేదని ప్రభుత్వంపై మండిపడ్డారు. రెండు తెలుగు రాష్ట్రం లో స్థానిక సంస్థలలో 33 శాతం రిజర్వేషన్లు ఉండేవి. కానీ రాష్ట్రం విడిపోయిన తర్వాత 24.5 శాతం మాత్రమే స్థానిక సంస్థల లో అమలు జరిపారు. బీసీలు పదహారు వేలు సర్పంచ్ లు, జడ్పీటీసీ లు, ఎంపీ టీ సీ లు కోల్పోయారుఅన్నారు. ఇవే కాక ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్ల వలన నిజమైన ఓ బి సి వర్గాలకు చాలా అన్యాయం జరుగుతోందని తెలిపారు. బీసీ లకు అగ్ర కులాల కంటే ఎక్కువ మార్కులు వచ్చినా అటు మెడికల్, ఇంజనీరింగ్ సీట్లు,తదితర ప్రతిష్ఠాత్మక చదువుల సీట్లు దొరకక పోవడం చాలా విచారకరమని అన్నారు . బీసీ లపై అనేక చోట్ల రకరకాల వేతనలకు,వేధింపులకు గురి చేస్తున్నారు. బీసీలకు కూడా బీసీ అట్రాసిటీ చట్టం అత్యవసరం అని పేర్కొన్నారు. అదే విధంగా భారత దేశ జనాభాలో 60 శాతం కంటే ఎక్కువ ఉన్న బీసీ లు దైవం గా భావిస్తున్న మొదటి సాంఘిక విప్లవకారుడు,సత్య శోధక సమాజ స్థాపకుడు, గులాంగిరి తదితర గ్రంధాల విప్లవ రచయిత పూలే జన్మదినం రోజున భారత ప్రభుత్వం శెలవు దినం గా ప్రకటించాలని కోరారు.

## కాకినాడ బీచ్‌లో ఉభయచర ల్యాండింగ్ డ్రిల్(టైగర్ ట్రంప్)నిర్వహణ








పాల్గొన్న యూ.ఎస్. భారతీయ సైనిక దళాలు

తిలకించిన జిల్లా కలెక్టర్,యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్





**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 11 :**కాకినాడ బీచ్‌లో పెద్ద ఎత్తున ఉభయచర ల్యాండింగ్ డ్రిల్‌లో దాదాపు 1,000 మంది యూ.ఎస్. భారతీయ సైనిక దళాలు పాల్గొన్నారు.ఈ సంఘటన మానవతా సహాయం, విపత్తు ప్రతిస్పందన దృష్టాంతంలో ప్రాతినిధ్యం వహిస్తుంది. దీనిలో ఉమ్మడి సంయుక్త దళాలు ఒక తీర ప్రాంతంలో స్పేస్ ఐఆర్ఎఫ్‌ను భద్రపరచడంతోపాటు,కాల్పనిక ప్రకృతి వైపరీత్యం తరువాత అక్కడ ఫీల్డ్ హాస్పిటల్, సరఫరా పంపిణీ ప్రదేశాన్ని ఏర్పాటు చేయడం వంటి బాధ్యతలను చేపట్టాయి.ఈ కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తిలకించారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ ను కలిసి రెండు దేశాలు టైగర్ ట్రంప్ నిర్వహించడం పట్ల ఆమెకు జిల్లా కలెక్టర్ అభినందించారు.
ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని యూఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం ఈ కసరత్తు మునుపటి వాటిపై ఆధారపడి కొత్త పుంతలు తొక్కుతుంది," "మా బలగాలు మునుపెన్నడూ లేనంతగా సన్నిహితంగా పనిచేస్తున్నాయి, మరియు ఈ బంధం మరింత బలపడటాన్ని మేము చూస్తున్నాము. టైగర్ ట్రంప్ వంటి వ్యాయామాల ద్వారా యునైటెడ్ స్టేట్స్,భారతదేశం పరస్పర భద్రతా లక్ష్యాలను సాధించి, స్వేచ్ఛాయుతమైన, బహిరంగ ఇండో-పసిఫిక్ ప్రాంతానికి, వెలుపల హామీ ఇస్తున్నాయి."అని ఆమె అన్నారు.

## మండలంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



**కాజులూరు:పెన్‌పవర్, ఏప్రిల్ 11:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను పలు పార్టీల నేతలు,నాయకులు ఘనంగా నిర్వహించారు.దుగ్గుదూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ, దూడల శంకరనారాయణ,కడలి రాంపండు,పెంకే సత్యనారాయణ ,పూలే విగ్రహానికి పూలమాలులు వేసి నివాళి అర్పించారు.గొల్లపాలెం శివాలయం వద్ద మేడిశెట్టి శ్రీరాములు ఆద్వర్యంలో పలువురు బీసీ నాయకులు పూలే విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా బీజేపీ నాయకులు దూడల శంకర్ నారాయణ మాట్లాడుతూ పూలే పేద ప్రజల ఆశా జ్యోతి అని గుర్తుచేశారు.బడుగు బలహీన వర్గాలకు ఆయన ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో నండూరి కామేశ్వరరావు, కొప్పుశెట్టి రామ్మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## పూలే జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి:బొక్కా ప్రసాద్




**కొత్తపేట,పెన్ పవర్, ఏప్రియల్11:**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘ సంస్కర్త, నవయుగ వైతాళికుడు స్వర్గీయ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11 వ తేదీని ఘనంగా జరుపుకోవడం అందరికీ తెలిసిందే, అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి మరువు లేనిది.నేటి సమాజం మహాత్మ జ్యోతిరావు పూలేని కేవలం కొన్ని కులాలకు మాత్రమే అంకితం చేస్తున్నారు. స్వేచ్ఛా,సమానత్వం, ఐక్యమత్యం తో కూడిన సమ సమాజం కోసం కలలు కన్న మహనీయుడి గూర్చి , భావితరాలకు ఆయన ఇచ్చిన స్ఫూర్తిని గూర్చి రేపటి తరానికి తెలియజేయవలిసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రపంచ మేధావి, భారత రాజ్యంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ గారే ఆయనను గురువుగా స్వీకరించారంటే ఆయన యొక్క గొప్పతనం మనం తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు.కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాలుకు మాత్రమే పూలే పేరును ప్రకటించడం కాకుండా పూలే జయంతి ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి ప్రభుత్వానికి ఆయన పై ఉన్న అభిమానాన్ని చాటుకోవాలని ఆయన కోరారు.

## జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలి



జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సకిలి

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 11 :** నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సకిలి అన్నారు. పట్టణ పరిధిలోని స్థానిక మహారాణీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ నియోజకవర్గంలో ఒక మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ జాబ్ మేళాలో ఉద్యోగం రాకపోయినా నిరుత్సాహపడకుండా మళ్ళీ బాగా ప్రిపేర్ అయ్యి వచ్చేసారి నిర్వహించే జాబ్ మేళాకు హాజరై ఉద్యోగం సంపాదించాలని సూచించారు. ఈరోజు సుమారు 35 కంపెనీల నుంచి 1121 ఉద్యోగ అవకాశాలకు గాను ఈ మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ప్రజా ప్రతినిధులు నూనె రామారావు, ఆర్డీవో కట్రెడ్డి శ్రీరమణి, డీఎస్పీ డి. శ్రీహరిరాజు, సిఐ పి. విజయ్ శంకర్, ఎస్ఐ వి. మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని క్వారీలను నిలుపుదల చేయాలి

- మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి



గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 11:రంపచోడవరం నియోజకవర్గంలో అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్న క్వారీలను తక్షణమే నిలిపివేయాలని రంపచోడవరం మాజీ శాసనసభ్యులు సీతంశెట్టి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో మైనింగ్ అధికారులు క్వారీలను ఇష్టారాజ్యంగా నడుపుతున్నారని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతాల్లో మైనింగ్ నిర్వహించాలంటే గిరిజన సొసైటీ ద్వారా నిర్వహించాలి అని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో ఐటీడీఏ సర్వసభ్య సమావేశంలో మాజీ ఎంపీ రత్నాబాయి అధికారులను నిలదీయగా పలు క్వారీలను నిలుపు దల చేశారన్నారు. అయితే క్వారీ యజమానులు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారని స్టే ఎంతకాలం కొనసాగుతుందని ఆయన ప్రశ్నించారు. సంబంధిత అధికారులు ఆ స్టేను వికెట్ చేయించారా లేదా అనేది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గురువారం ఐటీడీఏ లో రెవెన్యూ శాఖ చేపట్టిన సమీక్షలో నియోజకవర్గంలో 33 క్వారీలు ఉన్నాయని 14 క్వారీలకు మాత్రమే అనుమతులు ఉన్నాయని కొత్త సొసైటీలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సలహా ఇచ్చారన్నారు. ఎంతకాలం సొసైటీ లేకుండా క్వారీలు నడుపుతుండడం మైనింగ్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా గిరిజనులతో సొసైటీలు ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధికి ఐటీడీఏ ,రెవెన్యూ మైన్స్ అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు.

## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన




పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 11 : పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు బుధవారాల జగన్మోహన్ కేసు స్వామి కళ్యాణ మహోత్సవం

భక్తులను ఆకట్టుకున్న మహావీర బభృవాహనుడు బుర్రకథా





ఆత్రేయపురం పెన్ పవర్ ఏప్రియల్ 11 :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఏకశిలా విగ్రహం గర్భాలయం ప్రవేశ కలిగిన పురాతనమైన దేవాలయం. ఐదు బుధవారాల ఐదు ప్రదక్షిణాలు చేసి స్వామివారిని దర్శించుకుంటే భక్తుల కోరిన కోరికలు తిరుగుతాయని విశ్వసమైన నమ్మకం. ఈ క్షేత్రంలో స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుచున్నవి. శుక్రవారం స్వామివారి ఆలయ సన్నిధిలో స్వామివారి మేలుకొలుపు సేవ అలంకరణోత్సవం అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు . ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో తులసి పూజ , అమ్మవార్లకు కుంకుమార్చన ,నిత్య ఉపాసన, బలిహరణ, నీరాజన మంత్రపుష్పాలతో స్వామివారి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఉండవల్లి నాగభూషణం బృందంచే, సంకీర్తన కార్యక్రమం, అత్యంత వైభవం నిర్వహించారు.మహావీర బభృవాహనుడు బుర్రకథా ఆలయానికి వచ్చిన భక్తులను ఆకట్టుకుంది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో బి వెంకటరమణమూర్తి అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా మహాత్మా జ్యోతీరావు పూలే జయంతి వేడుకలు



పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 11: ఎందరో మహనీయుల పోరాట ఫలితంగానే అన్ని హక్కులు సాధించుకోగలిగామని, ఆ మహనీయుల్లో మహాత్మా జ్యోతీరావు పూలే ఆదర్శప్రాయుడని బీజేపీ నాయకులు డాక్టర్ గొరకపూడి చిన్నయ్యదొర, దుర్గా మోహనరావు అన్నారు. మహాత్మా జ్యోతీరావు పూలే 199 వ జయంతి వేడుకలు పట్టణ పరిధిలోని స్థానిక రామారావుపేటలో గల నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న మహా నాయకులందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి జ్యోతీరావ్ పూలే అని అన్నారు. సుమారు రెండు వందల సంవత్సరాల తర్వాత కూడా ఒక వ్యక్తిని గుర్తు చేసుకుంటూ జయంతి వేడుకలు జరుపుకుటున్నామంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తో మనం తెలుసుకోవచ్చునన్నారు. జ్యోతీరావు పూలేను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలని సూచించారు. వెనుకబడిన వర్గాల విద్య కోసం, మానవ హక్కుల కోసం పూలే ఎంతగానో పోరాడారని, అలాగే అత్యంత వెనుకబడిన కులాల ప్రజలను అభివృద్ధి పరిచేందుకు ఇతోధికంగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొలిశెట్టి రామ్ కుమార్, ఓడమాని శివ, కాకి భార్గవి, పెద్దింటి పార్వతి, కొత్త వీరభద్రరావు, నలమాటి సురేష్, ఉంగరాల సురేష్,ఉప్పల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సింగమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి వనిత



గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 11. నియోజకవర్గం లోని దేవరపల్లి మండలం సూర్యనారాయణపురం గ్రామ శివారులో కొలువై ఉన్న శ్రీ సింగమ్మ తల్లి అమ్మవారిని మాజీ హోం మంత్రి తానేటి వనిత శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో చండీ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో వనిత పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఆమె వెంట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకర్, ద్వారకాతిరుమల మండల నాయకులు బొండాడ వెంకన్న బాబు, కే బి ఆర్ మణి బాబు తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి పై నమోదు చేసిన అక్రమ కేసును ఉపసంహరించు కోవాలి.




మండల ప్రెస్ క్లబ్ తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత

ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 11:ఆంధ్రప్రదేశ్ సాక్షి మీడియా ఎడిటర్ ఆర్.ధనుంజయ్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా నమోదు చేసిన కేసును సత్వరమే ఉప సంహరించుకోవాలని ఆలమూరు ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. పల్నాడు జిల్లాలో జరిగిన సంఘటనలకు సంబంధించి సాక్షి ఎడిటర్ ధనుజంయ్ రెడ్డి, అలాగే విలేకరులపై నమోదు చేసిన అక్రమ కేసును ఎత్తి వేయాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కేజే.ప్రకాష్ బాబుకు ఆలమూరు ప్రెస్ క్లబ్, కోనసిమ ఆలమూరు మండల ప్రెస్ క్లబ్, రెండు ప్రెస్ క్లబ్ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్తంభంగా ఉన్న పత్రిక వ్యవస్థపై,విలేకరుల పైన అమానుషంగా దాడులు చేయడం, కేసులు నమోదు చేయడం దురదృష్టకరం అన్నారు. మీడియా ప్రతినిధులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సమంజసంకాదన్నారు. నిజాలను నిర్భయాలను ప్రచురిస్తూ, వాస్తవాలను వెలుగులోకి తీసుకు వస్తున్న సాక్షి పై ప్రభుత్వానికి అక్కసు తగదన్నారు. ఈ మేరకు డిమాండ్ల తో కూడిన వినతి పత్రాన్ని ప్రెస్ క్లబ్ సభ్యులు అందజేసారు. తాసిల్దార్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో సాక్షి రాజు, ఆంధ్రప్రభ లంకలపల్లి ఫణి చౌదరి, ఎస్ఎల్టి జివి రాజు, నిఘా శ్రీనివాస్ ఏసిటీ మురా మణిరాజు, విశాలాంధ్ర కే.పూర్ణ రెడ్డి, టీవీ 49 చిట్టి కుమార్ మండలంలోని రెండు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లల భద్రత , ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు.





ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 11: స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశం హాల్లో పిల్లల భద్రత, ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన చైల్డ్ సేఫ్టీ ప్రోగ్రాం లో ఫోక్సో చట్టంపై జరిగిన అవగాహన సదస్సుతో జె. అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యురాలు ఎస్ శ్రీలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లితండ్రులను తమ పిల్లలకు మంచి చెడులపై మొదట నుండి స్నేహ వాతావరణం లో తెలియజేయాలని అన్నారు. చట్టంపై అవగాహన కల్పించడం ద్వారా ప్రతి ఒక్కరికి ధైర్యంగా ముందుకు వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీంతో పోక్సో చట్టంపై పూర్తి అవగాహన ఉన్ననాడు నేరం చేసేందుకు ప్రతి ఒక్కరూ భయపడతారన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడంతోపాటు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ట్రస్ట్ డైరెక్టర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దాపురం డివిజన్లో ఇప్పటివరకు నాలుగు అవగాహన సదస్సులు నిర్వహించమని, ఇందులో ఏలేశ్వరంలో జరిగిన అవగాహన సదస్సులో వైద్య సిబ్బందితోపాటు వైద్యులు కూడా తమ అభిప్రాయాలు వెల్లడించడంతో సదస్సు లక్ష్యాన్ని మరింత చేరువైనట్లు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాపారావు, ఆరోగ్య పరిరక్షకుడు టి వీరన్న, ఆరోగ్య సందర్శకురాలు కె దైవ కృప, హెల్త్ అసిస్టెంట్లు బి రాజేంద్రప్రసాద్, ఈ జగదీష్, పి నాని బాబు, ఎన్ రాజేంద్రప్రసాద్, డి రాజు, ఎమ్ ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ట్రస్ట్ సభ్యులు కే వెంకటప్రసాద్, ఏం లక్ష్మీదేవి, ఎం సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమరసత ఆధ్వర్యంలో మహాత్మా పూలే కి ఘన నివాళి

కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 11 :
మహాత్మా జ్యోతి రావు పూలే 198వ జయంతి కార్యక్రమం పాత బస్సు స్టాండ్ అంబేద్కర్ భవన్ కూడలి వద్ద ఉన్న పూలే విగ్రహానికి సామాజిక సమరసత కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించ్చారు. మహాత్మా పూలే విగ్రహానికి పుష్పమాలేసి ఆయన కీర్తిని, సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ శీలామంతుల వీరభద్ర రావు మాట్లాడుతూ దళిత, గిరిజన, బలహీన వర్గాలు అభ్యున్నతికి కృషి చేయడం ద్వారా రాజ్యాధికార సాధనకు కృషి చేయాలని పూలే సూచించారని ఆ సూచన ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనస్ఫూర్తిగా అంగీకరించారు కనుకనే పూలే నాకు గురువు అని బాబాసాహెబ్ అన్నారని అన్నారు భారతజాతికి స్ఫూర్తినిచ్చిన మహనీయుడు పూలే1827 ఏప్రిల్ 11 మహారాష్ట్రలోని పూణే నగరంలో జన్మించారని అన్నారు. మాలి కులంలో పుట్టిన పూలే చిన్ననాటి నుంచి అగ్రవర్ణాల అహంకారానికి గురయ్యారని అన్నారు సమాజంలో అసమానతలకు కుల వ్యవస్థ మూలమనే సత్యాన్ని ఆయన గ్రహించారని అన్నారు, గిరిజన,బలహీన వర్గాలు,పేదవారిని చైతన్యం చేయుటకు పురుషులతోపాటు మహిళలను కూడా విద్యావంతులు కావాలని పూలే పిలుపునిచ్చారని అన్నారు, సమ సమాజ స్థాపనకు అణగారిన వర్గాల కోసం నిరంతరం పాటుపడిన మహాత్మ జ్యోతిరావు పూలే అని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో జై శంకర్. వీరశంకర్. కాకినాడ సంయోజక్. జిల్లా సంయోజక్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కిరణ్ కంటి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం.

-సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర.



కిర్లంపూడి,పెన్ పవర్, ఏప్రియల్11:కిరణ్ కంటి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయమని ప్రముఖ సామాజిక ఉద్యమ కారుడు పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. శుక్రవారం కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో కుర్రా రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి పాటంశెట్టి సూర్యచంద్ర ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేంద్రియాణం నయనం ప్రదానం అనే నినాదంతో శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి వారు అందిస్తున్న సేవలు అభినందనీయమని, కంటి సమస్యలతో బాధపడుతున్న ఎంతోమంది నిరుపేదలకు కంటిచూపు ప్రసాదిస్తున్న శ్రీ కిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సేవా కార్యక్రమానికి ఎంతో ప్రేమతో ఆహ్వానించిన కుర్రా రాజు ను అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందికి ఘనంగా సన్మానించారు. అనంతరం కంటి ఆసుపత్రి సిబ్బంది పలువురికి ఉచిత కంటి రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో పేపకాయల వీర్రాజు, సూతి శ్రీను, శీర ప్రభాకర్ రావు, మత్స తిరుపతి రాయుడు, గొల్లపల్లి వెంకటేష్, పిల్లా శ్రీనివాస్, కుర్రా రాజు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే

సువర్ణ రాజు



గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 11. అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు గోపాలపురంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రధాన రహదారిలో ఎస్బిఐ ఎదురుగా ఉన్న పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సువర్ణ రాజు మాట్లాడుతూ విద్య కొందరికే కాదు అందరికీ సమానంగా అందాలి అని భావించిన సామాజిక విప్లకారుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించారన్నారు. ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలేను తన గురువుగా కొనియాడారు అంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తి అన్న విషయం అందరికీ అవగతమవుతుందన్నారు. పూలే తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ముఖ్యంగా ఎన్నో పాఠశాలలను నెలకొల్పి పేదలకు విద్యను దానం చేసిన దానశీలిగా అభివర్ణించారు. బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. అలాగే వితంతువుల కోసం సైతం శరణాలయాలు నెలకొల్పారన్నారు. తాను స్థాపించిన సత్య శోధక సమాజ్ లో అన్ని వర్గాల వారిని భాగస్వాములను చేశారు అని పేర్కొన్నారు. పేదల బతుకులను బాగు చెయ్యాలనే సదుద్దేశంతో ఎన్నో అభివృ,ద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముందుండి చేశారన్నారు. ఆనాటి సమాజంలో ఎన్నో ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనప్పటికీ వాటిని అధిగమించి సేవే ధ్యేయంగా ఆ పుణ్య దంపతులు పనిచేశారు అన్నారు. అటువంటి మహోన్నతమైన వ్యక్తుల్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. ముందుగా పూల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, జేష్ట శ్రీధర్, టిడిపి యువ నాయకులు భూ రెడ్డి వాసు, కూనపోము ప్రసాద్, కొర్లపాటి రాము, జేష్ట శ్రీనివాసరావు, పోసిన గణపతి, ఇల్లూరి పెంటల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు మోసపోకుండా జీడిపిక్కలు కొనుగోలు





ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం

**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 11:**గిరిజనులు దళారులను నమ్మి మోసపోకుండా వీడి వీకే ద్వారా జీడిపిక్కల కొనుగోలను చేపట్టడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కే సింహాచలం తెలిపారు .శుక్రవారం ఆయన కొనుగోలు కేంద్రం గోడౌను ను పరిశీలించారు. గిరిజనులు పండించిన జీడి మామిడిపిక్కలకు గిట్టిబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో లక్ష్మణరావు, మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్ ,వెలుగు డిపిఎం పరమేష్ ,ఏపిఎం షణ్ముఖేశ్వరరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు ,వి డి వి కే లీడర్లు చిలకమ్మ, పద్మ, వెలుగు సిబ్బంది గ్రామ సమాఖ్య లీడర్లు, ఉదయ్ మార్కెటింగ్ టీం సభ్యులు ఉన్నారు.

## పూలే ఆశయాలను ముందుకు తీసుకెళదాం

డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 11 :**మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ముందుకు తీసుకు వెళదామని ఆయన చరిత్రను పిల్లలు ప్రతి ఒక్కరు చదవాలని అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ రాష్ట్ర శెట్టిబలిజ డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మద్ద వికాస్ ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుక జరిగింది. కార్యక్రమానికి జిల్లా 106 గవర్నర్ పెంకే గోవిందరాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి 18వ శతాబ్దంలోనే స్త్రీలకు మొట్టమొదటి పాఠశాల ఏర్పరచిన ఘనత ఆయనదే అని అన్నారు. విశిష్ట అతిధిగా సౌత్ మల్టిపుల్ కౌన్సిల్ ట్రెజరర్ వనం శ్రీనివాసరావు విచ్చేసి అంటరాని తన నిర్మూలనకు హరిజనఉద్ధరణకు ఎంతగానో కృషి చేసి అణగారిని వర్గాలకు స్త్రీలకు చదువు ఎంత అవసరమో తెలియచెప్పిన మహానీయుడు అని అన్నారు. కార్యక్రమంలో డిసిఎస్ పెంకే శివకుమార్ బుజ్జి కిరణ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 21న కాకినాడ బార్ అసోసియేషన్ ఎన్నికలు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 11 :**ఈనెల 21వ తేదీన కాకినాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు సిద్ధమైంది.. నామినేషన్ ఘట్టం పూర్తయి ఈరోజు పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల కమిటీ ప్రకటించారు. అధ్యక్ష పదవికి ఏలూరు సుబ్రహ్మణ్యం, పెందుర్తి ప్రసన్న కుమార్ పోటీ పడుతున్నారు. ఉపాధ్యక్ష పదవికి పెన్మాత్స రామచంద్ర రాజు, ముత్తా వెంకన్న పోటీలో ఉన్నారు.కార్యదర్శిగా చెక్కపల్లి వీరభద్రరావు, కేవీవీఎస్ఎన్ మూర్తి, రెడ్డి అన్నవరం, ఓబుల శెట్టి సత్యనారాయణ తలపడుతున్నారు. సహాయ కార్యదర్శి కి వెలుగొట్ల శ్రీనివాసు, బండి నరేంద్ర పోటీకి దిగారు. ట్రెజరర్ కు కోకా వెంకటకృష్ణ, గెద్దాడ వెంకట దుర్గాప్రసాద్ పోటీలో ఉన్నారు. లైబ్రరీ కార్యదర్శిగా మేడపాటి రామారెడ్డి, గండికోట కళ్యాణి, షేక్ అమీర్ జానీ పోటీ పడుతున్నారు. స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా మంగా వెంకట శివరామకృష్ణ ( కృష్ణ), జేబీఎస్ విజయ్ కుమార్, గింజల చక్రవర్తి తలపడుతున్నారు. లేడీ రిప్రెజెంటేటివ్ గా గంగాల దివ్యశ్రీవిద్య, సమ్మంగి స్వర్ణలత పోటీ చేస్తున్నారు. సూపర్ సీనియర్ కమిటీ మెంబర్గా వేగుళ్ళ వెంకటరమణమూర్తి, సీనియర్ కమిటీ మెంబర్గా నక్క వసంత కుమార్, వై వసంతకుమారి పోటీకి దిగారు. లేడీ కమిటీ మెంబర్గాకే శ్రీవాణి, కమిటీ మెంబర్లుగా దుళ్ల నాగబాబు, గుత్తుల మంగరాజు, మాడే ప్రసాదరావు, మార్ల ప్రవల్లిక, షేక్ ఫైమ్ నజీర్ పోటీకి సిద్ధమయ్యారు.

## మహాత్మ జ్యోతిరావ్ పూలే198వ జయంతి వేడుకలు

- చిర స్మరణీయులు జ్యోతిరావ్ పూలే
- బీసీ సంఘం





**టీ నర్సపురం,పెన్ పవర్,ఏప్రియల్ 11:** టీ నర్సాపురం బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు.శుక్రవారం నిర్వహించారు.

అంబేద్కర్ సెంటర్లో తొలుత జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా బిసి సంఘం రాష్ట్ర నాయకులు కొండపల్లి రవి, సామాజిక కార్యకర్త సింగరేణి కార్మిక నాయకులు యస్ డి నా సర్ పాషా, టి నరసాపురం గౌడ సంఘం అధ్యక్షులు రచయిత మరీదు వెంకట నాగేశ్వరరావు లు మాట్లాడుతూ ఈ ప్రపంచంలోనే లేదా ఈ భూమి మీద మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు బుద్ధుడు అదేవిధంగా ఆధునిక భారతదేశ చరిత్రలోనే మొట్ట మొదటి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ ఆధునిక సమాజంలో పీడిత, వెనుకబడిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన చిరస్మరణీయుడు జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పట్ల వివక్ష, అంటరానితనం, సాంఘిక దురాచారాలకు కుల వివక్షకు వ్యతిరేకంగా రెండు వందల సంవత్సరాల క్రితమే పోరాడి అనేక విజయాలు సాధించిన జ్యోతిరావ్ పూలే దేశంలోని పీడిత వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరు మహనీయుల అడుగుజాడల్లో వారి ఆలోచనలతో సమాజ శ్రేయస్సుకై పాటుపడాలని ఆకాంక్షించారు, కార్యక్రమంలో జ్యోతిరావ్ పూలే అభిమానులు, నాయకులు పెద్దిన సత్యనారాయణ, కాసాని వెంకట్రావు,పాలేటి సత్యనారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు నందిపాం దుర్గారావు పలగాని పోతురాజు, పబ్బుజయరాజు, చిన్న బుజ్జి, సిహెచ్ బాబురావు,ఎస్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ గురుకులం లో విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 11**: స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో 2025 2026 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశం కోరు విద్యార్థులకు ఏప్రిల్ 13 ఆదివారం కళాశాల ప్రాంగణంలో ప్రవేశ పరీక్ష ఉంటుందని ప్రిన్సిపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఏప్రిల్ -13 వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు 5 వ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం 2 గంటల నుండి 4.30 గంటల వరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఆధార్ కార్డు తో పరీక్షకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మార్టేరు పట్టణ వైకాపా అధ్యక్షులుగా బ్రహ్మేశ్వర్ రెడ్డి నియామకం



**పెనుమంట్ర, పెన్ పవర్,ఏప్రిల్-11:**మండలంలోని మార్టేరు గ్రామ వైకాపా పట్టణ అధ్యక్షులుగా కొవ్వూరు బ్రహ్మేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండలంలోని మార్టేరు రోటరీ క్లబ్ లోని జడ్పిటిసి కర్రీ గౌరీ సుభాషిణి అధ్యక్షతన జరిగిన వైసిపి సమావేశంలో కొవ్వూరి బ్రహ్మేశ్వర్ రెడ్డిని మార్టేరు వైసిపి టౌన్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మేశ్ రెడ్డి మాట్లాడుతూ ఈ పదవి నాకు ఇచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. వైసిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఆచంట శాసనసభ సభ్యులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాథరాజుకి, వైసీపీ యువ నాయకులు నరేష్ కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.బ్రహ్మేశ్వర రెడ్డికి స్థానిక నాయకులు కర్రీ వేణుబాబు, చిర్ల సత్యనారాయణ రెడ్డి (గగన్ రెడ్డి ), వెలగల నారాయణరెడ్డి, తమనంపూడి ఈశ్వర్ రెడ్డి, టీవీ,చిర్ల నరసింహారెడ్డి, చింతా నారాయణ రెడ్డి, గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి, మేడపాటి చిన్నారెడ్డి పలువురు అభినందనలు తెలిపారు.

## ఆచంట నందు రూ. కోటి రూపాయలతో డయాలసిస్ సెంటర్ ప్రారంభం: కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ



**పెనుమంట్ర, పెన్ పవర్, ఏప్రిల్-11:** త్వరలో ఆచంటలో కోటి రూపాయలతో కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ తెలిపారు. పెనుమంట్ర మండలం వెలగలేరు గ్రామంలో శుభమస్తు ఫంక్షన్ హాల్ లో శు క్రవారం బిజెపి ఆచంట నియోజవర్గ కన్వీనర్ కే. హెచ్. వి. ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన బిజెపి ఆచంట అసెంబ్లీ క్రియాశీలక కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ ప్రధాని మోడీ 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలో నాలుగో ఆర్థిక శక్తిగా ఉన్న మన దేశం త్వరలోనే మూడవ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని అన్నారు. ఒక సాధారణ కార్యకర్త సైతం కేంద్ర మంత్రిగా, ప్రధానిగా అయ్యే అవకాశం బిజెపిలో మాత్రమే ఉందన్నారు. రాజకీయాల్లో పదవి కావాలనే కాంక్ష ప్రతి ఒక్కరిలో సహజంగా ఉంటుందని, రాజకీయాల్లో ఒక లక్ష్యాన్ని పెట్టుకొని పని చేయాలన్నారు. రాష్ట్రంలో కీలకమైన పోలవరం, అమరావతి నిర్మాణం, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్, హైవేల నిర్మాణం కోసం పెద్ద ఎత్తున నిధులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. కేంద్ర సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం పలుమార్లు చెప్పిన విషయం మర్చిపోకూడదన్నారు. ప్రతి బిజెపి కార్యకర్త కేంద్ర పథకాల గురించి తెలుసుకొని అర్హులైన వారికి అవి అన్ని అందే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, దేవాలయ, మార్కెట్ యార్డ్ కమిటీలలో బిజెపి కార్యకర్తలకు సముచిత స్థానం దక్కేలా తను కృషి చేస్తానన్నారు. ప్రతి మండల బీజేపీ కార్యకర్తల సమావేశానికి కూడా తాను హాజరవుతానని, పార్టీ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేద్దామన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఆచంటలో కోటి రూపాయలతో కిడ్నీ బాధితులకు అత్యాధునిక పరికరాలతో డయాలసిస్ సెంటర్ ప్రారంభిస్తున్నామన్నారు. దొంగరావిపాలెంలో 20 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్, పోడూరు లో 40 లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. ప్రతి కార్యకర్త నాయకులుగా ఎదిగేందుకు కృషి చేయాలని వారికి తాను పూర్తి సహకారం అందిస్తానన్నారు. అనంతరం కేంద్రమంత్రి శ్రీనివాస వర్మకు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శులు అల్లూరి సాయి దుర్గా రాజు, పులవర్తి వెంకటేశ్వరరావు, పెనుమంట్ర మండల అధ్యక్షులు గోపరాజు మారుతి కృష్ణ, ఆచంట

## పోషణ పక్షోత్సవాలు



**పెనుమంట్ర,పెన్ పవర్, ఏప్రిల్-11:** మండలంలోని పొలమూరు, మార్టేరు, నత్తా రామేశ్వరం సచివాలయాల్లో పోషణ పక్షోత్సవాల సందర్భంగా 1000 రోజుల సంరక్షణ కోసం పిల్లలలో పోషకాహార లోపం, కిశోర బాలికల్లో రక్తహీనత, అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందని సిడిపిఓ అంగర కృష్ణకుమారి శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్ వైజర్ పోశమ్మ, అంగన్వాడీ టీచర్ లు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు.



**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 11:**మండలంలోని వేలంక గ్రామంలో వేంచేసియున్న అయ్యప్ప స్వామి ఆలయంలో శు క్రవారం స్వామి వారి జాతక నక్షత్రాన్ని పురస్కరించుకొని అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలు దోమాల గంగాధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. అనంతరం గ్రామానికి చెందిన అష్టలక్ష్మి భజన సమాజం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## గోపాలపురంలో రామాలయం వద్ద భారీ అన్న సమారాధన



**గోపాలపురం, పెన్ పవర్, ఏప్రిల్ 11.** శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని గోపాలపురంలో ఉప్పరగూడెం వెళ్లే రహదారి వద్ద ఉన్న గౌడ రామాలయం వద్ద శు క్రవారం సాయంత్రం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకలను ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఉత్సవాల అనంతరం భక్తులు గ్రామస్తుల సహాయ సహకారాలతో కమిటీ సభ్యులు భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉంటారు. ఈ అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామ స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

## ఘనంగా జ్యోతీ రావు పూలే జయంతి ..



**కురుపాం, పెన్ పవర్,ఏప్రిల్ -11,** కురుపాం మహాత్మ జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం జ్యోతిరావు పూలే జయంతి పరిష్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు, ఘన నివాళులు అర్పించారు అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు జ్యోతిరావు పూలే చిత్రాన్ని డ్రాయింగ్ వేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు పాఠశాలకి ఫ్యాన్లు కొరత ఉండగా రెండు సీలింగ్ ఫ్యాన్లు బిజెపి నాయకులు ప్రిన్సిపల్ సత్యనారాయణ కి అందజేశారు

కార్యక్రమం లో జిల్లా సెక్రెటరీ బోటు అనిల్ కుమార్ నేషనల్ కౌన్సిలర్ నెంబర్ నడుకూరు దూళికేశ్వరరావు, సతీష్, అద్దేపల్లి నిర్మల,శ్రీనివాసరావు, పాఠశాల చైర్మన్ దొనక మణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన పథకానికి నాసిరకం సరుకులు పంపిస్తే తిప్పి పంపండి..







మండల అధికార బృందం.

**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 11 :** ప్రభుత్వం డొక్కా సీతమ్మ పేరుతో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి నాసిరకం సరుకులు పంపిన వాటిని తిరిగి ఆయా ఏజెన్సీలకు పంపించాలని అనపర్తి మండల అధికారుల బృందం మధ్యాహ్న భోజన తయారీదారులైన బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యాన్ని ఆదేశించింది. బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ పాలమూరు వారి ద్వారా సరఫరా చేయబడుతున్న మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్లను, నాణ్యత లోపించిన గుడ్లను విద్యార్థులకు భోజనాలలో పంపిణీ చేయుచున్నారని నల్లమిల్లి మూలారెడ్డి జడ్పిహెచ్ఎస్ రామవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ ఫిర్యాదు చేసిన కారణంగా అధికారుల బృందం పాలమూరులోని బుద్ధవరపు చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన వంటశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనపర్తి మండల అధికారులు ఎమ్మార్వో అనిల్ కుమార్, ఎంపీడీవో ఎమ్. రామకృష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నల్లమిల్లి సత్తిరెడ్డిలు మేనేజర్ నాగిరెడ్డి తో వంటశాల విషయాలను, పదార్థాల తయారీ విధానాలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం లో ఉపయోగించే సరుకులను కోడిగుడ్లను పరిశీలించి ట్రస్ట్ నిర్వాహకులైన నాగిరెడ్డి పై అంశం పై వివరణ కోరగా ట్రస్ట్ కు మోహన బాలాజీ పౌల్ట్రీ ఉండ్రాజువరం నుంచి కోడిగుడ్లు సరఫరా కాపాడుతున్నాయని, ప్రతిరోజు తాము ఉపయోగించే నాలుగు వేల కోడిగుడ్లలో దాదాపుగా 300 నుంచి 350 వరకు గుడ్లు చాలా తక్కువ నాణ్యత కలిగి ఉంటున్నాయి అన్నారు. తాము ఏమీ చేయలేని పరిస్థితుల్లో అవే కోడిగుడ్లు విద్యార్థులకు సరఫరా చేయబడుతుందన్నారు. పరిశీలన కమిటీ సభ్యులు ట్రస్ట్ వారి నుండి వివరంగా తీసుకుని పై సమాచారమును జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం సరఫరాలో మెనూ లో ఎటువంటి నాణ్యత తగ్గకుండా విద్యార్థులకు సరఫరా చేయాలని, ట్రస్ట్ వారికి సరఫరా కాబడిన నాణ్యత లోపించిన వస్తువులు సరఫరా చేస్తే ఆ వస్తువులను తిరిగి ఆయా ఏజెన్సీ వారికి పంపించి విషయాన్ని వెంటనే మండల అధికారుల వారికి తెలియజేయాలని అధికారులు ఆదేశించారు. నాణ్యత లోపించిన భోజనాలను సరఫరా చేస్తున్న ఏజెన్సీ పైన, ట్రస్ట్ పైన తగు చర్యలు తీసుకుంటామని అధికారులు బృందం బుద్ధవరపు చారిటబుల్ యాజమాన్యాన్ని హెచ్చరించారు.

# పట్టణాల్లో పెరిగిన ఆస్తి పన్ను




**-గృహ యజమానులపై రూ.320 కోట్లు భారం**

**- పన్నుపోటుతో గృహ యజమానులు విలవిల**



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్.కాకినాడ, ఏప్రిల్ 11:** ఆంధ్రప్రదేశ్ పట్టణాలలో ఆస్తి (ఇంటి) పన్నులు పెరగడం వల్ల ప్రజలపై రూ. 320 కోట్లకు పైగా భారం పడుతోందని పట్టణ పౌర సమాఖ్య ఆరోపించింది.గత ఐదు సంవత్సరాలలో 100% పన్ను భారం పెరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని వైసీపీ సర్కార్ ప్రవేశపెట్టిందని, పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్ను పెంచబోమని ఎన్నికల ముందు మాట ఇచ్చారు. నాడు ప్రజలకు మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం మాటతప్పడంపై పౌర సమాజం మండిపడుతోంది.ఏపీలో మరోసారి గుట్టు చప్పుడు కాకుండా పన్ను పెంచారని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకొని , పన్ను పెంపును రద్దు చేయాలని సూచించారు. ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం చట్టం,జీవో రద్దు చేయాలన్నారు. ఆస్తి పన్ను పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని పట్టణ పౌర సమాఖ్య హెచ్చరించింది. 2025బి 26 సంవత్సరాలకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలో ఆస్తి( ఇంటి) పన్నును గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం పెంచిందని,గత సంవత్సరంతో పోల్చితే 15%, 2020బి21 సంవత్సరంతో పోలిస్తే 30% ఇంటి పన్ను పెరిగిందని పౌర సమాఖ్య కన్వీనర్ బాబురావు వివరించారు.దీనివలన 320 కోట్ల రూపాయల భారం గృహ యజమానులపై పడుతుందన్నారు. 2020వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాటి వైసిపి ప్రభుత్వం అద్దె విలువ ఆధారిత పన్ను విధానం స్థానంలో ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆయన ఆరోపించారు.ప్రజలు వ్యతిరేకించినా చట్ట సవరణ చేసిందని, దానికనుగుణంగా జీవో 198 విడుదల చేసిందని ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచే విధంగా ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచుతూ వచ్చారని, దానిపై పౌర సంఘాలు ఎన్ని ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం లెక్క చేయలేదన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. 2024-25 సంవత్సరంలో కూడా పన్ను పెంపు కొనసాగిందని,2024 ఏప్రిల్ నుండే పన్నులు పెరిగినందున, ఆ సంవత్సరం తగ్గించలేకపోయామని కూటమి ప్రజాప్రతినిధులు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం పన్నుల పెంపుదల ఉండదని ప్రజలందరూ భావించారని, కానీ 2025 బి26 ఆర్థిక సంవత్సరానికి గుట్టు చప్పుడు కాకుండా పన్నులు పెంచడం శోచనీయమన్నారు.ఆన్ లైన్ లో పన్ను పెంచుతూ డిమాండ్ రూపొందించారని కూటమి ప్రభుత్వం మాట తప్పిందని, ప్రజలకు నమ్మకద్రోహం చేసిందని పలువురు మేధావులు ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు భారాలు మోయలేని స్థితిలో ఉన్నారని, భారాలు వేయబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ప్రకటించారు. కానీ దానికి భిన్నంగా ఒకేసారి 320 కోట్ల రూపాయల భారం వేయటం గర్హనీయమ్మారు. 2020-21 సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికీ 100% పన్నులు పెరిగాయి. గతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పన్ను పెంపుదల ఉండేది. కానీ 5 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పన్నులు పెంచడం దుర్మార్గమన్నారు. ప్రతి సంవత్సరం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ విలువల కొరకు భూముల విలువలను ప్రభుత్వం పెంచుతున్నది. దీని ఆధారంగా ఇంటి పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. ఈ పన్నుల పెంపు భారం గృహ యజమానులపైనే కాకుండా పరోక్షంగా అద్దెదారులపై కూడా పడుతుందన్నారు.మరోవైపు కొత్తగా ఇళ్ళు, భవనాలు నిర్మించుకునేవారు, గదులు అదనంగా కట్టుకునే వారిపై పూర్తి ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను వేస్తున్నారు. సవరిస్తున్నారు. దీంతో మరింత భారం పడుతున్నదన్నారు.ప్లాన్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు జరగలేదని, అదనపు కట్టడాలు నిర్మాణం జరిగాయని పేరు చెప్పి,%దీ=చా% లో రెగ్యులరైజ్ అయిన వాటిని అక్రమ కట్టడాలుగా గుర్తించి ఇంకా అదనంగా 50% పన్ను వేస్తున్నారు. ఈ రూపంలో 100 % నుండి 500% వరకు కొన్ని పట్టణాల్లో కొంతమందికి పన్నులు పెరిగాయన్నారు. పన్ను చెల్లింపు ఒక నెల ఆలస్యమైనా 24 శాతం వడ్డీ.. పెనాల్టీ రూపంలో వసూలు చేయటం అన్యాయమని 30 శాతం వరకు ఇంటి పన్ను పెంచి ఈ నెలాఖరు లోపల పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం మోసపూరితమని ఆరోపించారు. పన్ను పెంచిన విషయం మరుగుపరిచి ,ఐదు శాతం రాయితీ గురించి చెప్పటం వంచించటమేనని పన్నులు పెరిగాయని గుర్తించాలన్నారు.తక్షణమే ముఖ్య మంత్రి జోక్యం చేసుకొని పెంచిన పన్ను రద్దు చేయాలి. విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం పూర్తిగా చట్టం 44/2020, జీవో 198 రద్దు చేయాలి. హామీ నిలబెట్టుకోవాలని, పలు పట్టణాల్లో గత నాలుగైదు ఏళ్లలో అడ్డగోలుగా పెంచిన పన్నులపై సమీక్ష చేయాలని హితవు పలికారు. గతంలో జరిగిన తప్పులను ప్రభుత్వం సవరించాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తే ఉపేక్షించం

**-శీల గ్రామంలో సీసీ రోడ్డు వివాదం**

**-గొల్లపాలెం పీఎస్‌లో అధికారులు ఫిర్యాదు**

**-వాసిరెడ్డి మురళీపై కేసు నమోదు**





**కాజులూరు,పెన్‌పవర్,ఏప్రిల్11:** మండల పరిధిలోని శీల గ్రామంలో ఏడు నెలల క్రితం గ్రామంలో వేసిన సీసీ రోడ్డును అదే గ్రామానికి చెందిన వాసిరెడ్డి మురళీ కృష్ణ రెండు రోజుల క్రితం సీసీ రోడ్డును ధ్వంసం చేయడంపై గ్రామంలో వివాదం రాజుకుంటుంది.2024 అక్టోబర్‌లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఆరోడ్డు నిర్మాణం జరిగింది.దీంతో గ్రామీణ ఉపాధిహామీ పథకంలో రోడ్డు ప్రారంభంలో అధికారులు ఓ శిలాఫలకం ఏర్పాటుచేశారు.సీసీ రోడ్డు కు ఒక వైపు పంటకాలువ, మరో వైపు వాసిరెడ్డి మురళీ కృష్ణ స్థలం ఉంది.అయితే తన స్థలంలో రోడ్డు వేయడం ఏమిటని గ్రామంలో పంచాయతీ పెట్టడంతో కొందరు ఆయన్ని బుజ్జగించడం జరిగింది.అయితే శిలాఫలకం తన స్థలానికి




సంబంధించి ఈశాన్యం వైపు ఉండటంతో నష్టం జరుగుతుందని భావించి ముందు ఉపాధి హామీ పథకం సిమ్మెంట్ దిమ్మను పగలుకొట్టినట్లు స్థానికులు తెలిపారు.అంతటితో ఆగకుండా సుమారు ఆరు మీటర్ల దూరం వరకు కొత్తగా వేసిన సిమ్మెంట్ రోడ్డును ధ్వంసం చేశాడు.దీంతో గ్రామస్తులు అధికారులకు తెలియజేయడంతో గొల్లపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎంపీడీవో జె.రాంబాబు ఆదేశాలతో స్థానికి పంచాయతీ కార్యదర్శి,పంచాయతీ సిబ్బంది రిపోర్ట్ చేశారు.అయితే తన స్థలంలో ప్రభుత్వం వారు రోడ్డు వేయడం పై ఆయన మండిపడ్డారు.పైగా ఆ స్థలానికి డ్యాక్కుమెంట్ ఉందని తెలపడంతో అధికారులు మీమాంసలో పడ్డారు.పోలీసులు రంగ ప్రవేశం చేసి సమాచారం తెలుసుకుని,గ్రామస్తులతో చర్చించారు. ఇది ఇలా ఉండగా శుక్రవారం సదరు వ్యక్తి ఎంపీడీవో కార్యాలయంకు వెళ్లి కేసు తీసేయాలని కోరగా,మీ వద్దనున్న ఎవిడెన్స్ చూపించాలని తెలపడంతో సదరు మురళీ కృష్ణ కంగుతిన్నారు.దీంతో కేసు విషయం పోలీసువారు చూసుకుంటారని ఎంపీడీవో సమాధానం చెప్పగా, కూటమి నాయకులు తెరవెను చక్రం తిప్పి కేసు నుండి మురళీ కృష్ణను తప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని ఆరోపణలు గుప్పుమనడంతో,శుక్రవారం ఎంపీడీవో అక్కడ జరిగిన నష్టంపై అంచనా వేయించి,పోలీసులకు రిపోర్టు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎంతటివారైనా ప్రభుత్వ ఆస్తులు, రోడ్లు,కార్యాలయాలు ధ్వంసం చేస్తే ఉపేక్షించేదిలేదని ఎంపీడీవో మీడియాకు తెలిపారు.శీల పంచాయతీ కార్యదర్శి బి.హేమావతి,ఏపీవో బి.వెంకటలక్ష్మి ఎంతవరకు డ్యామేజ్ జరిగిందో తెలుపుతూ వాసిరెడ్డిపై చర్యలు తీసుకోవాలంటూ గొల్లపాలెం పీఎస్‌లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఎస్ఐ ఎం.మోహన్ కుమార్ పెన్‌పవర్ ప్రతినిధికి తెలియజేశారు.సుమారు నష్టం విలువ రూ.11వేల పై చిలుకు ఉంటుందని ఎంపీడీవో తెలిపారు.ఏది ఏమైన ప్రభుత్వ ఆస్తుల జోలికొస్తే సహించేదిలేదని ఆయన శైలిలో స్పందించారు.మొత్తానికి అధికారులు పట్టు బిగించారు.

# చోరీ కాబడిన బంగారం స్వాధీనం

- ముద్దాయి అరెస్ట్
- రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్






**గంగవరం, పెన్ పవర్, ఏప్రిల్ 11:**గంగవరంలో గత నెల 2వ తేదీన చోరీకి గురైన బంగారు నగలను స్వాధీనం చేసుకుని నిందితురాలను అదుపులోకి తీసుకోవడం జరిగిందని రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ జీఎస్ ప్రశాంత్ తెలిపారు. కేసుకి సంబంధించిన వివరాలను ఆయన వివరించారు. గంగవరం కు చెందిన రోళ్ళపల్లి సూర్యకాంతం గత నెల రెండో తేదీన తన స్వగ్రామమైన వైరామవరం మండలం పి ఎర్రగొండ వెళ్లేందుకు బంగారు వస్తువులను హ్యాండ్ బ్యాగ్ లో పెట్టుకుని బయలుదేరిగా సెల్ ఫోన్ మర్చిపోవడంతో గేటు వద్ద బ్యాగ్ వదిలి లోపలికి వెళ్లి వచ్చేటప్పటికి హ్యాండ్ బ్యాగ్ జిప్ తీసి ఉండడం గమనించి పరిశీలించగా హ్యాండ్ బ్యాగ్ లో గల బంగారం వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించి గంగవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన అడ్డతీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహామూర్తి ,ఎస్సై వెంకటేష్ రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టగా రోళ్ళపల్లి లక్ష్మీ సౌజన్య దొంగతనం చేసినట్లుగా గుర్తించి గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గంగవరంలో వై జంక్షన్ లో నిందితురాలని అదుపులోకి తీసుకుని బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. 24 గ్రాముల నల్లపూసల త్రాడు, 16 గ్రాముల బంగారు చైన్లు, 11 గ్రాముల మూడు బంగారు ఉంగరాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీటి విలువ సుమారు రెండు లక్షల రూపాయలు ఉంటుందన్నారు .ముద్దాన్ని పట్టుకోవడంలో చోరీ సొత్తు రికవరీలో చాకచక్యంగా వ్యవహరించిన అడ్డతీగల సీఐ నరసింహామూర్తి, ఎస్సై వెంకటేష్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# ఏలేశ్వరం,అడ్డతీగల మండల కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 11:** ఏలేశ్వరం, అడ్డతీగల మండలాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి వీరభద్రరావు శుక్రవారం ప్రకటించారు.

13 తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఏలేశ్వరం విద్యుత్ సబ్‌స్టేషన్లో ఉన్న వై ఆర్ సి, జి వి పాలెం సిపిడబ్ల్యూఎస్ ఫీడర్లు పై ఉన్న చెట్లను , ఫాదులను తొలగించుట కొరకు ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలోగల రాజమండ్రి కాలనీ, చైతన్య నగర్, క్వారీ పేట, సి. రాయవరం, రమణయ్యపేట, గోంటువానిపాలెం, ఈ ఎల్ పురం, కిమ్మూరు, సత్రంపేట, పులిగోగులపాడు, జడ్డంగి అన్నవరం గ్రామాలా పరిధిలో ఉన్నా వ్యవసాయ విద్యుత్ సర్వీసులుకు, పంచాయతీ వాటర్ వర్క్ సర్వీస్‌లకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని జగ్గంపేట సర్కిల్ ఇ.ఇ. తెలిపారు.ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించి డిపార్ట్మెంట్ కు సహకరించవలసిందిగా ఆ ప్రకటనలో వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు.ద

# ఏనుగుల గుంపు తరలింపు కు త్వరలోనే చర్యలు...



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ 11:** ఏనుగులను ప్రస్తుతం ఉన్న ప్రాంతాల నుంచి త్వరలో తరలిస్తామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. పంటలకు భారీ నష్టం వాటిల్లిందని, అటవీ శాఖను కూడా చూస్తున్న ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఆమె తెలిపారు. ఏనుగులను తరలించేందుకు కుమ్కీ ఏనుగులు వస్తాయని ఆమె తెలిపారు.

కురుపాం మండలంలోని మారుమూల గ్రామాల్లో రెండు రోడ్లను మంత్రి ప్రారంభించారు. జి శివాడ నుంచి రాముడుగూడ వరకు రూ.90 లక్షలతో నిర్మించిన రహదారి, రూ.2 కోట్లతో రాముడుగూడ నుంచి కిడవాయి వరకు నిర్మించిన మరో రహదారిని మంత్రి ప్రారంభించారు. ఉపాధి హామీ

మెటీరియల్ కాంపోనెంట్ కింద రోడ్లు నిర్మించారు. 72 రోడ్లు వేయడానికి రూ.99 కోట్లు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. కురుపాం మండలంలో 195 అనుసంధానం లేని గ్రామాలు ఉన్నాయని, దశల వారీగా కనెక్టివిటీ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. రాష్ట్రంలో హాస్టల్ నిర్వహణ, మౌలిక సదుపాయాల కోసం రూ.156 కోట్లు మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. జూన్ 1 నుంచి అమ్మకు వందనం, మే నెలాఖరు నుంచి సుఖీభవ అమలు చేస్తామని మంత్రి చెప్పారు. గిరిజన యువతకు స్వయం ఉపాధి కోసం ట్రైకార్ రుణాలు అందజేస్తామని, బీసీలకు శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. పాలకొండ, కురుపాం నియోజకవర్గాల అవసరాలకు అనుగుణంగా తోటపల్లి కాలువను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పూర్ణపాడు - లాబేసు వంతెన పనులు త్వరలో పూర్తి కానున్నాయని ఆమె తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం సర్పంచ్ లను కోరాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పేదల అభ్యున్నతి కోసం పీ4 అమలు చేస్తున్నామని, దీపం 2.0 కింద కోటి మంది మహిళలు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు తీసుకున్నారని ఆమె తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 950 అంగన్‌వాడీ పోస్టులను మెరిట్ ఆధారంగా భర్తీ చేస్తామని ఆమె అన్నారు.ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, పాలకొండ సబ్ కలెక్టర్ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, అధికారులు, అనధికారులు హాజరయ్యారు.

# వేంపాడు గ్రామంలో హెూం మంత్రి అనిత మార్నింగ్ వాక్

**అనకాపల్లి: పెన్ పవర్:** నక్కపల్లి మండలం వేంపాడులో హెం మంత్రి అనిత శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్ చేసారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి,నివాళులు అర్పించారు. వాకింగ్ చేస్తూ ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మార్నింగ్ వాక్ లో అన్ని వర్గాల ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వేంపాడు ప్రజలుఅడుగడుగున మంత్రికి హారతులతో స్వాగతం పలికారు. వేంపాడులో సీసీ రోడ్డు అవసరమని మంత్రి గుర్తించారు. వేంపాడు రామాలయం వీధిలో సీసీ రోడ్డు వేయాలని అధికారులను ఆదేశించారు.

# చెన్నై డైరక్టర్లకు ఏమైంది

**చెన్నై, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో తెలుగు హీరోల హవా ఎక్కువైపోయింది. బాలీవుడ్ హీరోలను డామినేట్ చేస్తూ మన హీరోలు వరుస సక్సెస్ లను సాధించడమే కాకుండా వాళ్లకంటు ఒక సపరేట్ ఇమేజ్ ను కూడా క్రియేట్ చేసి పెట్టారు. ఇక రాజమౌళి ప్రభాస్ చేసిన బాహుబలి( సినిమాతో తెలుగు సినిమా స్థాయి అనేది అమాంతం పెరిగింది. ఇప్పటివరకు ఏ ఒక్క పాన్ ఇండియా సినిమా వచ్చినా కూడా తెలుగు సినిమాలు క్రియేట్ చేస్తున్న రికార్డులను బ్రేక్ చేయలేకపోతున్నాయి. ఇక ఇలాంటి క్రమంలోనే ఇండియాలో ఉన్న ప్రతి ఒక్క దర్శకుడు కూడా మన హీరోలతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తూ ముందుకు సాగుతున్నారు. మరి మన హీరోలు వాళ్ళ కథలు నచ్చితే ఇతర భాషల్లో ఉన్న దర్శకులకు అవకాశాలను ఇస్తున్నారు. ముఖ్యంగా తమిళ్ దర్శకులకు ఎక్కువగా అవకాశాలను ఇస్తూ ముందుకు సాగుతున్నారు%ొ% ఇక ఈ మధ్యకాలంలో మన హీరోలతో తమిళ్ దర్శకులు చేసిన సినిమాలేవి కూడా పెద్దగా సక్సెస్ అయితే సాధించలేకపోతున్నాయి%ొ% పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వచ్చిన బ్రోని సినిమాని తమిళ్ డైరెక్టర్ అయిన సముద్ర ఖనిడైరెక్ట్ చేశాడు.ఈ సినిమా ఆశించిన మేరకు విజయాన్ని సాధించలేదు. ఇక దాంతోపాటుగా రీసెంట్ గా శంకర్ డైరెక్షన్ లో రామ్ చరణ్ హీరోగా వచ్చిన 'గేమ్ చేంజర్' సినిమా కూడా ఈ సంవత్సరం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆశించిన మేరకు విజయాన్ని సాధించకపోవడమే కాకుండా రామ్ చరణ్ కు బ్యాడ్ నేమ్ కూడా తీసుకొచ్చింది%ొ%మరి ఇలాంటి క్రమంలో ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ తో సినిమా చేస్తున్నాడు. మరి ఈ సినిమా ఎంతవరకు సక్సెస్ సాధిస్తుంది. అల్లు అర్జున్ కెరీయర్ ను ఎంతవరకు ముందుకు తీసుకెళ్తుంది. ఆయనకి ఇండియా సినిమా ఇండస్ట్రీ లో ఒక స్టాండర్డ్ అయితే ఉంది. మరి ఆ స్టాండర్డ్ ని అందుకొని ఈ సినిమా ముందుకు సాగుతుందా లేదంటే బాక్సాఫీస్ వద్ద భారీగా బోల్తా కొడుతుందా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది%ొ%ఇక రీసెంట్ గా అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన ఒక వీడియోని రిలీజ్ చేశారు. మొత్తానికైతే ఈ సినిమా తొందర్లోనే రెగ్యులర్ షూట్ జరుపుకోబోతుంది అనే హింటు కూడా ఇచ్చారు. మరి ఏది ఏమైనా కూడా ఈ సినిమాతో అల్లు అర్జున్ ఎలాంటి సక్సెస్ ని సాధిస్తాడు. పుష్ప 2 సినిమాను మించి భారీ విజయాన్ని అందుకుంటాడా? లేదా అనేది తెలియాలంటే మాత్రం ఈ సినిమా రిలీజ్ అయ్యేంతవరకు వెయిట్ చేయాల్సిందే.

# 2026 తెలుగు హీరోలదే హవా



**హైదరాబాద, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న చాలామంది నటులు వాళ్ళను వాళ్ళు స్టార్లుగా ఎస్టాబ్లిష్ చేసుకోవడానికి అహర్నిశలు ప్రయత్నమైతే చేస్తున్నారు. ఇక పాన్ ఇండియాలో తెలుగు సినిమా ఇండస్ట్రీ నెంబర్ వన్ పొజిషన్ కి చేరుకుంటుంది అంటూ మన హీరోలు చాలా కాన్ఫిడెంట్ ను వ్యక్తం చేస్తున్నారు. రాబోయే వరుస సినిమాలతో భారీ విజయాలను అందుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లుగా తెలుస్తోంది%ొ%సినిమా ఇండస్ట్రీలో ఉన్న ప్రతి హీరో కూడా ప్రస్తుతం చాలా బిజీగా ఉన్నారు. ఒక్కో హీరో చేతిలో రెండు మూడు ప్రాజెక్టులు ఉండడమే కాకుండా మరికొన్ని కథలను వింటూ వాళ్ళందరిని లైన్ లో పెట్టే ప్రయత్నమైతే చేస్తున్నారు. ఇక దాదాపు రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు మన స్టార్ హీరోలందరు బిజీగా ఉన్నారు. ఇక వరుసగా వాళ్ళు కమిట్ అయిన సినిమాలను చేసుకుంటూ ముందుకు సాగుతూ తమదైన రీతిలో సత్తా చాటుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఇక 2026వ సంవత్సరంలో తెలుగు సినిమా ఇండస్ట్రీ నుంచి వచ్చే సినిమాలు పాన్ ఇండియాను షేక్ చేయబోతున్నాయి అంటూ కొంతమంది సినిమా మేధావులు సైతం వాళ్ళ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు. నిజానికి 2026 వ సంవత్సరంలో ఏ సినిమాలు వస్తున్నాయి అనేది మనం ఒకసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.2026 సంవత్సరం ప్రారంభం లో సంక్రాంతి కానుకగా మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వస్తున్న సినిమాను రిలీజ్ చేస్తున్నారు. కాబట్టి ఈ సినిమాతో స్టార్టింగ్ లోనే భారీ విజయాన్ని దక్కించుకొని సినిమా ఇండస్ట్రీకి మంచి బూస్టప్ ని ఇవ్వాలనే ఉద్దేశ్యంలో దర్శకుడు అనిల్ రావిపూడి, చిరంజీవి ఉన్నట్టుగా తెలుస్తోంది%ొ%ఇక ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాను కూడా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ సినిమా ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో పెను రికార్డులను క్రియేట్ చేస్తూ ముందుకు సాగుతుందని సినిమా మేకర్స్ మంచి కాన్ఫిడెంట్ తో ఉన్నారు%ొ%ఇక మార్చి లో రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు డైరెక్షన్ లో వస్తున్న 'పెద్ది' సినిమాను రిలీజ్ చేస్తున్నారు. ఇక దాంతోపాటుగా నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వస్తున్న 'ప్యారడైజ్' సినిమాని కూడా రిలీజ్ చేస్తుండడం విశేషం%ొ%ఇక ఈ రెండు సినిమాల మీద భారీ బజ్ అయితే ఉంది%ొ%2026 సమ్మర్ కానుకగా ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో వస్తున్న 'ఫౌజీ ' సినిమాని తీసుకొస్తున్నారు. ఇక ఇయర్ ఎండింగ్ లో అల్లు అర్జున్ హీరోగా అట్లీ డైరెక్షన్ లో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇక మొత్తానికైతే 2026వ సంవత్సరంలో మన స్టార్ హీరోలందరు భారీ విజయాలను సాధించి పాన్ ఇండియాని షేక్ చేయాలని చూస్తున్నారు.ఇక ఒకరి తర్వాత ఒకరు కలెక్షన్ల సునామీని సృష్టించి తెలుగు సినిమా స్థాయి ఏంటో ప్రపంచవ్యాప్తంగా తెలియజేయడానికి సన్నద్ధమవుతున్నట్టుగా తెలుస్తోంది%ొ% మొత్తానికైతే మూవీ లవర్స్ కి 2026వ సంవత్సరం మంచి ఎంటర్ టైన్ మెంట్ ను ఇవ్వబోతుందనేది మాత్రం చాలా స్పష్టంగా తెలుస్తోంది.

# పట్టణాల్లో పెరిగిన ఆస్తి పన్ను




**కాకినాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ పట్టణాలలో ఆస్తి (ఇంటి) పన్నులు పెరగడం వల్ల ప్రజలపై రూ. 320 కోట్లకు పైగా భారం పడుతోందని పట్టణ పౌర సమాఖ్య ఆరోపించింది. గత ఐదు సంవత్సరాలలో 100% పన్ను భారం పెరిగిందన్నారు. మోడీ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని వైసీపీ సర్కార్ ప్రవేశపెట్టిందని, పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్ను పెంచబోమని మాట ఇచ్చి, కూటమి ప్రభుత్వం తప్పిందని ఆరోపించారు.ఏపీలో మరోసారి గుట్టు చప్పుడు కాకుండా పన్ను పెంచారని, ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన విధంగా పన్ను పెంపు రద్దు చేయాలని, ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానం చట్టం, జీవో రద్దు చేయాలని, ఆస్తి పన్ను పెంపుపై రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని పట్టణ పౌర సమాఖ్య హెచ్చరించింది.2025బి 26 సంవత్సరాలకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీలలో ఆస్తి( ఇంటి) పన్నును గుట్టు చప్పుడు కాకుండా ప్రభుత్వం పెంచిందని, గత సంవత్సరంతో పోల్చితే 15%, 2020బి21 సంవత్సరంతో పోలిస్తే 30% ఇంటి పన్ను పెరిగిందని పౌర సమాఖ్య కన్వీనర్ బాబురావు వివరించారు. దీనివలన 320 కోట్ల రూపాయల భారం గృహ యజమానులపై పడుతుందని, 2020వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాటి వైసిపి ప్రభుత్వం అద్దె విలువ ఆధారిత పన్ను విధానం స్థానంలో ఆస్తి విలువ ఆధారిత ఇంటి పన్ను విధానాన్ని ప్రవేశపెట్టిందని ఆరోపించారుప్రజలు వ్యతిరేకించినా చట్ట సవరణ చేసిందని, దానికనుగుణంగా జీవో 198 విడుదల చేసిందని ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచే విధంగా ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం 15% పన్ను పెంచుతూ వచ్చారని, దానిపై పౌర సంఘాలు ఎన్నో ఆందోళనలు చేసినా గత ప్రభుత్వం లెక్క చేయలేదన్నారు.ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆస్తి విలువ ఆధారిత పన్ను విధానాన్ని సమీక్షిస్తామని, పన్నులు పెంచబోమని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలో పేర్కొన్నారని, 2024-25 సంవత్సరంలో కూడా పన్ను పెంపు కొనసాగిందని, 2024 ఏప్రిల్ నుండే పన్నులు పెరిగినందున, ఆ సంవత్సరం తగ్గించలేకపోయామని కూటమి ప్రజాప్రతినిధులు ప్రకటించారని గుర్తు చేశారు. ఈ సంవత్సరం పన్నుల పెంపుదల ఉండదని ప్రజలందరూ భావించారని, కానీ 2025 బి26 ఆర్థిక సంవత్సరానికి గుట్టు చప్పుడు కాకుండా పన్నులు పెంచడం శోచనీయమన్నారు.ఆన్ లైన్ లో పన్ను పెంచుతూ డిమాండ్ రూపొందించారని కూటమి ప్రభుత్వం మాట తప్పిందని, ప్రజలకు నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజలు భారాలు మోయలేని స్థితిలో ఉన్నారని, భారాలు వేయబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే ప్రకటించారు. కానీ దానికి భిన్నంగా ఒకేసారి 320 కోట్ల రూపాయల భారం వేయటం గర్హనీయమ్నారు.2020-21 సంవత్సరంతో పోలిస్తే ఇప్పటికీ 100% పన్నులు పెరిగాయి. గతంలో ఐదు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే పన్ను పెంపుదల ఉండేది. కానీ 5 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం పన్నులు పెంచడం దుర్మార్గమన్నారు. ప్రతి సంవత్సరం స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ విలువల కొరకు భూముల విలువలను ప్రభుత్వం పెంచుతున్నది. దీని ఆధారంగా ఇంటి పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. ఈ పన్నుల పెంపు భారం గృహ యజమానులపైనే కాకుండా పరోక్షంగా అద్దెదారులపై కూడా పడుతుందన్నారు.మరోవైపు కొత్తగా ఇళ్ళు, భవనాలు నిర్మించుకునేవారు, గదులు అదనంగా కట్టుకునే వారిపై పూర్తి ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను వేస్తున్నారు. సవరిస్తున్నారు. దీంతో మరింత భారం పడుతున్నదన్నారు.ప్లాన్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు జరగలేదని, అదనపు కట్టడాలు నిర్మాణం జరిగాయని పేరు చెప్పి,%దీ=ా% లో రెగ్యులరైజ్ అయిన వాటిని అక్రమ కట్టడాలుగా గుర్తించి ఇంకా అదనంగా 50% పన్ను వేస్తున్నారు. ఈ రూపంలో 100 % నుండి 500% వరకు కొన్ని పట్టణాల్లో కొంతమందికి పన్నులు పెరిగాయన్నారు.పన్ను చెల్లింపు ఒక నెల ఆలస్యమైనా 24 శాతం వడ్డీ.. పెనాల్టీ రూపంలో వసూలు చేయటం అన్యాయమని 30 శాతం వరకు ఇంటి పన్ను పెంచి ఈ నెలాఖరు లోపల పన్ను చెల్లిస్తే ఐదు శాతం రాయితీ ఇస్తామని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వటం మోసపూరితమని ఆరోపించారు. పన్ను పెంచిన విషయం మరుగుపరిచి ,ఐదు శాతం రాయితీ గురించి చెప్పటం వంచించటమేనని పన్నులు పెరిగాయని గుర్తించాలనన్నారు.తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పెంచిన పన్ను రద్దు చేయాలి. విలువ ఆధారిత ఇంటి పన్ను విధానం పూర్తిగా చట్టం 44/2020, జీవో 198 రద్దు చేయాలి. హామీ నిలబెట్టుకోవాలని, పలు పట్టణాల్లో గత నాలుగైదు ఏళ్లలో అడ్డగోలుగా పెంచిన పన్నులపై సమీక్ష చేయాలి. గతంలో జరిగిన తప్పులను సవరించాలని డిమాండ్ చేశారు.

# ఎన్ ఐఏ అధికారుల అదుపులో రాణా

**ముంబై, ఏప్రిల్ 11, పెన్ పవర్:**ముంబైలో జరిగిన 26/11 ఉగ్రవాద దాడులకు ప్రధాన సూత్రధారి, ఉగ్రవాది తహవ్వూర్ హుస్సేన్ రాణా ఎట్టకేలకు భారతదేశానికి తిరిగి వచ్చాడు. భారతదేశానికి చేరుకున్న తర్వాత అతన్ని కోర్టులో హాజరుపరిచారు. పాటియాలా హౌస్ కోర్టు రాణాను 18 రోజుల రిమాండ్‌కు పంపింది. ఐఎస్ఐలో పనిచేసి, లష్కరే తోయిబా, హర్కత్-ఉల్-జిహాదీ ఇస్లామీ వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధం కలిగి ఉన్న తహవ్వూర్ రాణాను ప్రత్యేక విమానంలో భారతదేశానికి తీసుకువచ్చారు. గురువారం రాత్రి 7 గంటల ప్రాంతంలో భారతదేశానికి చేరుకున్న రాణాను.. అధికారికంగా అరెస్టు చేసింది.రాణాను పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచింది. ఈ సమయంలో, ముంబై దాడులలో అతని ప్రమేయానికి సంబంధించిన ఆధారాలను కోర్టులో సమర్పించారు. 26/11 ముంబై దాడులకు సంబంధించి రాణా పంపిన ఈమెయిల్స్ సహా కేసుతో సంబంధం ఉన్న బలమైన ఆధారాలను పాటియాలా హౌస్ కోర్టుకు సమర్పించింది. ఉగ్ర కుట్రను వెలికితీయడానికి కస్టోడియల్ విచారణ చాలా కీలకమని కోర్టుకు తెలిపింది. ఉగ్రవాద దాడులను నిర్వహించడంలో రాణా పాత్రపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు జరపనున్నారు.పాకిస్తాన్‌లో జన్మించిన కెనడియన్ పౌరుడు తహవ్వూర్ హుస్సేన్ రాణా 26/11 ముంబై ఉగ్రవాద దాడుల్లో కీలక నిందితుడు గురువారం(ఏప్రిల్ 10) అమెరికా నుండి రహస్యంగా చార్టర్డ్ బిజినెస్ జెట్‌లో న్యూఢిల్లీకి తీసుకువచ్చారు. మీడియా కథనాల ప్రకారం, ఈ అప్పగింత ఆపరేషన్ గల్ఫ్‌స్ట్రీమ్ %+%550 ఉపయోగించి జరిగింది. ఈ విమానాన్ని వియన్నాకు చెందిన చార్టర్ సర్వీస్ నుండి అద్దెకు తీసుకున్నారు.

ఈ జెట్ బుధవారం స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 2.15 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 11.45 గంటలకు) ఫ్లోరిడాలోని మయామి నుండి బయలుదేరింది. అదే రోజు స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 7 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 9.30 గంటలకు) రొమేనియాలోని బుకారెస్ట్‌లో అది ల్యాండ్ అయింది. దాదాపు 11 గంటల పాటు రొమేనియన్ రాజధానిలో నిలిపివేశారు. గల్ఫ్‌స్ట్రీమ్ గురువారం స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6.15 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 8.45) బుకారెస్ట్ నుండి బయలుదేరి నేరుగా న్యూఢిల్లీకి బయలుదేరింది. అక్కడ గట్టి భద్రత మధ్య ల్యాండ్ అయింది. రాణా ఢిల్లీలో అడుగుపెట్టిన వెంటనే, జాతీయ దర్యాప్తు సంస్థ అతన్ని అధికారికంగా అరెస్టు చేసింది.భారత దర్యాప్తు సంస్థ ఎన్ ఐ ఏ 2011 సంవత్సరంలో తహవ్వూర్ రాణాపై తన చార్జిషీట్ దాఖలు చేసింది. దీని తరువాత, 2019 డిసెంబర్ 4న మొదటిసారిగా, దౌత్య మార్గాల ద్వారా రాణాను అప్పగించాలని భారతదేశం డిమాండ్ చేసింది. జూన్ 10, 2020న రాణాను తాత్కాలికంగా అరెస్టు చేయాలని డిమాండ్ చేయగా, జూన్ 22, 2021న అమెరికా ఫెడరల్ కోర్టులో తహవ్వూర్ రాణాను అప్పగించడంపై విచారణ సందర్భంగా భారతదేశం ఆధారాలను సమర్పించింది.రెండు సంవత్సరాల క్రితం, మే 16, 2023న, కాలిఫోర్నియా జిల్లా కోర్టు అతన్ని అప్పగించాలని ఆదేశించింది. దీని తరువాత, తహవూర్ అమెరికాలోని అనేక కోర్టులలో అప్పీల్ దాఖలు చేశాడు. కానీ అతని పిటిషన్లన్నీ తిరస్కరించారు. రెండు దేశాల మధ్య ఉన్న అప్పగింత ఒప్పందం ప్రకారం అతన్ని భారతదేశానికి పంపవచ్చని కోర్టు తన నిర్ణయంలో పేర్కొంది.

గత సంవత్సరం, రాణాను అప్పగించాలన్న భారతదేశం చేసిన అభ్యర్థనకు అమెరికా ప్రభుత్వం మద్దతు ఇచ్చింది. నవంబర్ 13న, రానా సుప్రీంకోర్టులో రిట్ ఆఫ్ సర్టియోరారీ కోసం పిటిషన్ దాఖలు చేశాడు. కానీ అది తిరస్కరణకు గురైంది. ఫిబ్రవరి 27న, అతను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ

పిటిషన్ దాఖలు చేశాడు. దీనిని సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎలెనా కగన్ మార్చి 6న తిరస్కరించారు. ఈ తుది నిర్ణయం తర్వాత, రాణాను భారతదేశానికి తీసుకువచ్చారు.తహవ్వూర్ రాణా భారతదేశానికి చేరుకున్న వెంటనే, అతన్ని అరెస్టు చేశారు. ఆ తర్వాత అతన్ని కోర్టులో హాజరుపరిచింది. ఈ సమయంలో, ముంబై దాడులలో అతని ప్రమేయానికి సంబంధించిన ఆధారాలను కోర్టులో సమర్పించారు. రాణా తరఫు న్యాయవాది పీయూష్ సచ్‌దేవా కోర్టులో వాదనలు వినిపించారు. కోర్టును 20 రోజుల రిమాండ్ కోరింది. గంటల తరబడి మూసి తలుపుల మధ్య జరిగిన చర్చల తర్వాత, తెల్లవారుజామున 2:10 గంటలకు కోర్టు 18 రోజుల రిమాండ్ మంజూరు చేస్తూ తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఆ వెంటనే రాణాను ప్రధాన కార్యాలయానికి తరలించారు

# రజతోత్సవ సభకు 3వేల బస్సులు

**వరంగల్, ఏప్రిల్ 11, పెన్ పవర్:**ఈనెల 27న వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరగాల్సి ఉంది. ఈ సభ ద్వారా మరోసారి గులాబి శ్రేణుల్లో ఉత్సాహం తేవాలి చూస్తున్నారు కేసీఆర్. కానీ అది అసాధ్యం అనిపిస్తోంది. సభకు రోజులు దగ్గరపడినా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం లేదు. కేవలం బీఆర్ఎస్ హడావిడి మాత్రం కనపడుతోంది. రోజుకి ఒక జిల్లా నేతలతో ఫామ్ హౌస్ లో కేసీఆర్ సమావేశం అవుతున్నారు. పార్టీ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నారు. నేతలు వెళు _న్నారు, వస్తున్నారు, కేసీఆర్ మాటలు వింటున్నారు కానీ.. సభపై ఎవరికీ ఉత్సాహం లేదని మాత్రం తెలుస్తోంది.అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ సభలకోసం విచ్చలవిడిగా ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేసిందని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శించింది. బీఆర్ఎస్ ని పొరుగు రాష్ట్రాల్లో విస్తరించేందుకు, అప్పట్లో బస్సు యాత్రలు చేసిన కేసీఆర్.. సీఎం హెూదాలో ఆ యాత్రలను చేపట్టారు. ప్రభుత్వ ఖజానా నుంచే సొమ్ము చెల్లించి పార్టీకి సోకులు చేసుకున్నారని తెలుస్తోంది. తాజాగా బీఆర్ఎస్ సభకోసం చేస్తున్న ఖర్చుపై కూడా సోషల్ మీడియాలో సెటైర్లు పడుతున్నాయి. పార్టీ సభ కోసం తెలంగాణ ఆర్టీసీ నుంచి 3 వేల బస్సులకోసం 8 కోట్ల రూపాయలు బీఆర్ఎస్ అడ్వాన్స్ గా ఇచ్చిందనే వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇదంతా ఎవడబ్బ సొమ్మంటూ కాంగ్రెస్ అనుకూల సోషల్ మీడియా అకౌంట్ల నుంచి కౌంటర్లు పడుతున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు దోచుకున్న సొమ్ముని ఇప్పుడిలా విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని అంటున్నారు.

పింక్ పార్టీ సభ కోసం 8 కోట్ల రూపాయలతో బస్సులా?



ఏం కష్టం చేసి ఇన్ని కోట్లు సంపాదించిన్రురా పింకీస్?

బీఆర్ఎస్ రజతోత్సవ సభకోసం ఇటీవల వెరైటీ ప్రచారం మొదలు పెట్టారు. కీలక నేతలంతా గోడలపై వాల్ పెయింట్స్ వేస్తూ ప్రచారం మొదలు పెట్టారు. బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా గోడలపై కుంచె పట్టి కేసీఆర్ పేరు రాశారు. దీనిపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ నడుస్తోంది. దొరల వద్ద తన ఆత్మాభిమానాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ తాకట్టు పెట్టారని, ఒక జాతీయ పార్టీకి తెలంగాణ రాష్ట్ర అధినేతగా ఉన్న ఆయన, చివరకు కేసీఆర్ తో చేతులు కలిపి ఆయన భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు నెటిజన్లు.బీఆర్ఎస్ అధికారంలో ఉంటే రజతోత్సవ సభ పెద్ద ఎత్తున జరిగేది. అయితే ఇప్పుడు పార్టీ ప్రతిపక్షంలో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ని దూరం పెట్టిన ప్రజలు, లోక్ సభ ఎన్నికల్లో అసలు పట్టించుకోలేదు. దీంతో ఆ పార్టీకి ప్రజల్లో ఉన్న క్రెడిబిలిటీ ఏంటో స్పష్టమైపోయిందని అంటున్నారు కాంగ్రెస్ నేతలు. రజతోత్సవ సభ అంటూ జనంలోకి వచ్చినా, సభా వేదికపై కేసీఆర్ రెచ్చిపోయినా ఎవరూ నమ్మే పరిస్థితి లేదంటున్నారు. 2023 ఎన్నికల సందర్భంగా కేసీఆర్ సభలకు జనాల్ని పోగు చేశారు, సభలు విజయవంతం అయ్యాయని చెప్పుకున్నారు, కానీ సభలకు వచ్చిన జనం బీఆర్ఎస్ కి మాత్రం ఓట్లు వేయలేదు. సభలకు హాజరైన వారిని చూసి, ఫలానా అభ్యర్థి విజయం ఖాయం అని అక్కడికక్కడే చెప్పేసిన కేసీఆర్, తాను పోటీ చేసిన స్థానంలోనే ఓడిపోవడంతో షాకయ్యారు. చాన్నాళ్లుగా ఆయన ప్రజలకు దూరంగా ఫామ్ హౌస్ లోనే ఉంటున్నారు. అసెంబ్లీకి వచ్చినా మొక్కుబడిగా మాట్లాడి వెళ్లిపోయారు. కనీసం ఈ సభలో అయినా నిజాలు మాట్లాడతారా..? గతంలో చేసిన తప్పుల్ని ఒప్పుకుంటారా..? ప్రజలు తమని ఎందుకు దూరం పెట్టారనే విషయాన్ని పరిగణలోకి తీసుకుంటారా..? వేచి చూడాలి.

# ఇది నా అడ్డా... కేఎల్ రాహుల్ 'కాంతార' సెలబ్రేషన్ వైరల్!

## చిన్నస్వామి స్టేడియంలో ఢిల్లీ విజయం
## కేఎల్ రాహుల్ అజేయంగా 93 పరుగులు
## కాంతార సినిమా స్ఫూర్తితో సంబరాలు
## పాయింట్ల పట్టికలో ఢిల్లీ అగ్రస్థానం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో గత రాత్రి జరిగిన మ్యాచ్ లో కేఎల్ రాహుల్ అద్భుతమైన బ్యాటింగ్‌తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై ఢిల్లీ క్యాపిటల్స్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో రాహుల్ బ్యాట్ తో విరుచుకుపడ్డాడు. 93 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. తనకు ఇష్టమైన చిన్నస్వామి మైదానంలో రాహుల్ చెలరేగి ఆడాడు. ఇది నా అడ్డా అనే అర్థం వచ్చేలా కాంతార సినిమాలోని సంజ్ఞతో గెలుపు సంబరాలు చేసుకున్నాడు. తద్వారా ఈ స్టేడియం తన సొంత మైదానమని రాహుల్ గర్వంగా ప్రకటించాడు. 164 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ ఆదిలోనే కొన్ని వికెట్లు కోల్పోయినా, రాహుల్ తన అద్భుతమైన ఆటతో జట్టును గెలిపించాడు. 53 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్సర్లతో 93 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. యష్ దయాల్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ కొట్టి రాహుల్ విజయాన్ని పూర్తి చేశాడు. అనంతరం రాహుల్ చేసిన సెలబ్రేషన్ అందరి దృష్టిని ఆకర్షించింది.

మ్యాచ్ అనంతరం రాహుల్ మాట్లాడుతూ ఇది తన సొంత మైదానమని, ఇక్కడ ఆడటం తనకు ఎంతో అనుభూతినిస్తుందని చెప్పాడు. మ్యాచ్ తర్వాత తన సెలబ్రేషన్ కు కాంతార సినిమా కూడా ఓ స్ఫూర్తి అని తెలిపాడు. పిచ్ కొంచెం కష్టంగా ఉన్నప్పటికీ, వికెట్ల వెనుక 20 ఓవర్లు ఉండటం వల్ల పిచ్ ఎలా స్పందిస్తుందో తనకు అర్థమైందని రాహుల్ చెప్పాడు. మంచి ప్రారంభం లభిస్తే భారీ ఇన్నింగ్స్ సాధ్యమే అనుకున్నానని తెలిపాడు. కాగా, ఢిల్లీ క్యాపిటల్స్ ఈ టోర్నమెంట్‌లో ఓటమి లేకుండా పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది.

# కెప్టెన్‌గా తన రికార్డును తానే బద్దలు కొట్టనున్న ధోనీ

## మోచేతికి గాయం కారణంగా టోర్నీకి దూరమైన చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్
## అతడి స్థానంలో జట్టును నడిపించనున్న ధోనీ
## ఐపీఎల్‌లో అత్యధిక వయసు కలిగిన కెప్టెన్‌గా ఘనత



**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు ఎంఎస్ ధోనీ నేడు మరో రికార్డును తన పేరున రాసుకోనున్నాడు. మోచేయి గాయంతో ఐపీఎల్ మిగతా మ్యాచ్‌లకు సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ దూరమయ్యాడు. దీంతో మిగిలిన మ్యాచ్‌లకు ధోనీ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. నేడు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరగనున్న మ్యాచ్‌కు ధోనీ స్కిప్పర్‌గా వ్యవహరిస్తాడని కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ధ్రువీకరించాడు. రుతురాజ్ జట్టుకు దూరం కావడం చెన్నైకి పెద్ద ఎదురు దెబ్బే. ఇప్పటికే ఆ జట్టు 5 మ్యాచుల్లో నాలుగింటిలో ఓడింది. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం 9వ స్థానంలో నిలిచింది. గువాహటిలో గత నెల 30న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గైక్వాడ్ గాయపడ్డాడు. గైక్వాడ్ మోచేతిలో చిన్న ఫ్రాక్చర్ ఉన్నట్టు ఫ్లెమింగ్ తెలిపాడు. మిగతా మ్యాచుల్లో ఆడేందుకు గైక్వాడ్ ప్రయత్నించినా దురదృష్టవశాత్తు వీలు కాలేదన్నాడు. ఇప్పటి వరకైతే అతడు టోర్నీకి దూరమైనట్టేనని పేర్కొన్నాడు. కాబట్టి మిగతా మ్యాచ్‌లకు ధోనీ సారథ్యం వహిస్తాడని చెప్పాడు. నేటి మ్యాచ్‌కు ధోనీ సారథ్యం వహిస్తే అతడి ఖాతాలో మరో రికార్డు వచ్చి చేరుతుంది. ఐపీఎల్‌లో అత్యంత పెద్ద వయస్కుడైన కెప్టెన్‌గా రికార్డులకెక్కుతాడు. ధోనీ వయసు నేటికి 43 సంవత్సరాల 278 రోజులు. 2023లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌కు ధోనీ 41 సంవత్సరాల 325 రోజుల వయసులో కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇప్పటి వరకు ఇదే రికార్డు కాగా, ఇప్పుడు 43 ఏళ్ల వయసులో జట్టుకు సారథ్యం వహిస్తున్న తొలి కెప్టెన్‌గా రికార్డును సొంతం చేసుకోబోతున్నాడు.

# సెంచరీ కొట్టినా.. ధోనీతో మాట్లాడలేకపోయా: ప్రియాంశ్ ఆర్య



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో ఆడిన నాలుగో మ్యాచ్‌లోనే సెంచరీ బాదేసీ అందరి దృష్టిని ఆకర్షించాడు యువ బ్యాటర్ ప్రియాంశ్ ఆర్య ఇటీవల చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఈ పంజాబ్ ఆటగాడు శతకంతో పరుగుల మోత మోగించిన సంగతి తెలిసిందే. అయితే, ఆ మ్యాచ్ తర్వాత ధోనీ తో మాట్లాడాలని అనుకున్నప్పటికీ.. తనకు ఆ అవకాశం దొరకలేదని చెప్పాడు. అదొక్కటే తనను బాధిస్తోందని అన్నాడు. "ధోనీ లాంటి గొప్ప ఆటగాళ్లపై ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి అవకాశం చాలా కొద్ది మందికి మాత్రమే వస్తుంది. వికెట్ల వెనుక ధోనీ సర్ ఉన్నప్పుడు ఒత్తిడి సహజమే. ఇక, అశ్విన్ లాంటి లెజండరీ బౌలర్లను ఎదుర్కొన్నప్పుడు టెన్షన్ ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో సెంచరీ సాధించడం చాలా ఆనందంగా ఉంది. మ్యాచ్ తర్వాత ధోనీ సర్‌ని కలిసి మాట్లాడాలనుకున్నా. కానీ, నేను ఇంటర్వ్యూ ముగించుకునేసరికి ఆయన వెళ్లిపోయారు. ఆయనతో మాట్లాడలేకపోయా" అని ప్రియాంశ్ ఆర్య చెప్పాడు. ఈ సందర్భంగా పంజాబ్ కోచ్ రికీ పాంటింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గురించి మాట్లాడుతూ.. "చెన్నైతో మ్యాచ్ కంటే ముందు రాజస్థాన్‌తో ఆడుతున్నప్పుడు తొలి బంతికే ఔట్ అయ్యా. దానికి చాలా బాధపడ్డా. కానీ పాంటింగ్ సర్, అయ్యర్ దాని గురించి ఒక్కసారి కూడా విమర్శించలేదు. బ్యాటింగ్ ఎలా మెరుగుపర్చుకోవాలో చెప్పి నాలో స్ఫూర్తి నింపారు" అని తెలిపాడు. ఏప్రిల్ 8న జరిగిన మ్యాచ్‌లో ఈ పంజాబ్ యువ ఓపెనర్.. చెన్నై బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఎనిమిది ఓవర్లలోనే ఐదు వికెట్లు పడిపోయినా.. ఏ మాత్రం భయపడకుండా క్రీజులో పాతుకుపోయాడు. కేవలం 39 బంతుల్లోనే శతకం సాధించి.. జట్టుకు అనూహ్య విజయాన్ని అందించాడు. దీంతో అతడి పేరు నెట్టింట మార్మోగింది.

# ఎటూ తేల్చుకోలేకపోతున్న ఐశ్వర్య



అలియా భట్ అద్భుతమైన లుక్స్



సక్సెస్, ఫెయిల్యూర్ రెండూ ఆర్టిస్టులకు నిద్ర పట్టనీయవు. ఒకవేళ సక్సెస్ వస్తే ఆ సక్సెస్ ను ఎలా నిలుపుకోవాలా అని ఆలోచిస్తూ తర్వాతి సినిమాల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అదే ఫ్లాప్ అయితే తర్వాతి సినిమా అయినా ఇంకా బెటర్ గా ఉండాలని ఆ కోణంలో జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటారు. అందుకే ఆర్టిస్టుని హిట్టూ, ఫ్లాపూ ఊపరాడనీయకుండా చేస్తాయంటారు. ఇప్పుడు తెలుగమ్మాయి ఐశ్వర్యా రాజేష్ కూడా అలాంటి పరిస్థితే ఎదుర్కొంటుంది. ఐశ్వర్యా రాజేష్ పేరుకే తెలుగమ్మాయి కానీ అమ్మడు తమిళంలోనే బాగా పాపులరైంది. తమిళంలో ఐశ్వర్య రాజేష్ ఎన్నో సినిమాలు చేసింది. వెంకటేష్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ సంక్రాంతికి వస్తున్నాంతో ఐశ్వర్యా రాజేష్ ఈ ఏడాది మంచి హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఆ సినిమాలో భాగ్యం పాత్రలో ఐశ్వర్యా రాజేష్ నటనకు అందరూ ఫిదా అయ్యారు. వెంకటేష్ తో పోటీ పడి మరీ ఐశ్వర్య ఆ సినిమాలో నటించింది. అయితే సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో పాటూ అమ్మడి పాత్రకు కూడా మంచి ప్రశంసలు రావడంతో ఐశ్వర్యకు వరుస ఆఫర్లు వస్తాయని, ఆమె కూడా వరుస పెట్టి సినిమాలు చేస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఇప్పటివరకు ఐశ్వర్య తన నెక్ట్స్ తెలుగు సినిమాను ఇంకా అనౌన్స్ చేయలేదు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అందుకున్న సక్సెస్ ను కంటిన్యూ చేయాలని ఐశ్వర్యా రాజేష్ ఎంతో జాగ్రత్తగా ఉంటూ తర్వాతి సినిమాల ఎంపికలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటూ ఎటూ తేల్చుకోలేకపోతుంది. కాస్త లేటైనా సరే మంచి కథ వచ్చే వరకు సినిమాను ఒప్పుకోకూడదని డిసైడింది ఐశ్వర్యా. ఆల్రెడీ రెండు స్క్రిప్ట్స్ ను పూర్తి చేసిన ఐశ్వర్య ఈ ఏడాది తర్వాత వాటిని అనౌన్స్ చేసే ఛాన్సుంది. తమిళంలో కరుప్పర్ నగరం, మోహన్ దాస్ మరియు తీయావర్ కులైగల్ నడుంగ సినిమాలకు కమిట్ అయిన ఐశ్వర్యా ఆల్రెడీ షూటింగ్ లో ఉన్న కన్నడ సినిమా ఉత్తరాకాండలో కూడా నటిస్తోంది.



శ్రీలీల ఎప్పుడూ నెయిల్స్ చీర లుక్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com